శరతులెన్నయినా పెట్టండి...

## బెయిల్ ఇవ్వండి ప్లీజ్

హైకోర్టుకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రిక్వెస్ట్




2


కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : సోమవారం 5 ఆగస్టు 2024


## నేటి నుండి స్వచ్ఛదనం పచ్చదనం

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా



2


సంపుటి: 14, సంచిక: 122, పేజీలు 7, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam




## దేశ వ్యాప్తంగా బంగ్లాదేశ్‌లో కర్ఫ్యూ

ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేయలని డిమాండ్

నేటి అల్లర్లలో 32 మంది మృత్యువాత

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థుల నిరసనలు

బంగ్లాదేశ్ ఆగస్టు 4 (నిఘా న్యూస్): బంగ్లాదేశ్ లో ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వం ఆదివారం సాయంత్రం దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. ఆదివారం జరిగిన హింసాత్మక ఘటనల్లో 32 మంది ప్రాణాలు వదిలారు. ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేయాలంటూ విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఓ నివేదిక ప్రకారం ఫెనిలో జరిగిన హింసలో ఐదుగురు ప్రాణాలు వదిలారు. సిరాజ్‌గంజ్‌లో నలుగురు, మున్షిగంజ్‌లో ముగ్గురు, బోగురాలో ముగ్గురు, మగురాలో ముగ్గురు, భోలాలో ముగ్గురు, రంగ్‌పూర్‌లో ముగ్గురు, పబ్నాలో ఇద్దరు, సిల్హెట్‌లో ఇద్దరు, కొమిల్లాలో ఒకరు, జైపూర్‌హాట్‌లో ఒకరు, ఢాకాలో ఒకరు, బారిసాల్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. దాంతో హెూంమంత్రిత్వ -వివరాలు2లో

# ఎన్నికలప్పుడే... తిట్టుకుందాం!

## అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కోసమే మాట్లాడాలి

- ప్రధాని మోడీని విమర్శించండి
- వ్యక్తిగతంగా తిడితే ఊరుకునేది లేదు
- ధరణి అవినీతిపై ఆధారాలు ఉన్నా చర్యలు ఏవి?
- హిందూ సమాజాన్ని చీల్చడానికి ప్రయత్నిస్తే పుట్ట గతులుండవు
- ఫోర్త్ సిటీలో వేల ఎకరాలు కొనుగోలు చేసిన కాంగ్రెస్ నేతలు
- తెలంగాణలో 80 సీట్లతో అధికారం చేబడుతాము
- తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న బండి
- గుర్రంగూడ బోనాల ఉత్సవాలకు హాజరైన కేంద్రమంత్రి

ఆస్తుల రక్షణ కోసం ప్రభుత్వానికి కొమ్ముగాస్తున్న ఓవైసీ సోదరులు



అసైన్డ్, వక్ఫ్, అటవీ భూములు ఏ విధంగా దోచుకోవచ్చో నేర్పించిన బిఆర్ఎస్

హైదరాబాద్/బాలాపూర్ ఆగస్టు 4 (నిఘా న్యూస్) ఓటు బ్యాంకు రాజకీయాలతో హిందూ సమాజాన్ని చీల్చడానికి ప్రయత్నిస్తే ఆయా పార్టీలకు పుట్ట గతులండవని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడలో స్థానిక కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగే శంకర్ ఆధ్వర్యంలో జరిగిన బోనాల ఉత్సవాలకు ఆయన హాజరై, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం -వివరాలు2లో

## రోడ్డు ప్రమాదాలతో... నెత్తురోడిన హైదరాబాద్

ఒకేరోజు ఏడుగురు వ్యక్తుల మృతి

అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు



2

## రాష్ట్రంలో జన్మించిన వారికే ప్రభుత్వ ఉద్యోగాలు

లవ్ జిహాద్ కేసుల్లో యావజ్జీవ ఖైదు విధించేలా చట్టం

అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ



2

## ఆరేళ్లలో ఆరు కి.మీ... ఫ్లైఓవర్ పూర్తి చేయలేదు

జీహెచ్ఎంసీ, ఫారెస్ట్, కాంట్రాక్టర్ అంటూ సాకులు చెప్పొద్దు

నవంబర్‌లోగా అంబర్ పేట ఫ్లై ఓవర్ పనులు పూర్తి

ఉప్పల్ నుంచి ఔటర్ వరకు బీటీ రోడ్డు

ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులను పరిశీలించిన మంత్రి



2

## జనం ఛీ కొట్టినా... జగన్ బుద్ధి మారలేదు

హత్యా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ వైసిపి: మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్



అమరావతి ఆగస్టు 4 (నిఘా న్యూస్) జనం ఛీ కొట్టినా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం తన ఛీటింగ్ బుద్ధి మార్చు కోలేదంటూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాజీ సీఎంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఏదో జరిగిపోతున్నట్లు ప్రతిరోజూ సోషల్ మీడియాలో వైసీపీ శ్రేణులు, నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఓ ప్రకటన విడుదల చేశారు. గత ఐదేళ్లలో ఏపీని అరాచక ఆంధ్రప్రదేశ్ గా మార్చి రాష్ట్రంలో రక్తపుటేరులు పారించింది మీరు కాదా జగన్ రెడ్డి అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. హత్యా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజల నుంచి ప్రతిపక్ష నేతల వరకు వారిపై దాడులు, దౌర్జన్యాలు -వివరాలు2లో



## ఇందిరమ్మ పాలనలో సంతోషంగా ప్రజలు

ఈ నెల చివరి కల్లా రూ.24 వేల కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం: మంత్రి పొంగులేటి

2



మార్చి నాటికి యాదాద్రి

## థర్మల్ విద్యుత్ ఉత్పత్తి జరగాలి: భట్టి

హైదరాబాద్ ఆగస్టు 4 (నిఘా న్యూస్) వచ్చే ఏడాది మార్చి కల్లా ఎట్టి పరిస్థితిలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరగాల్సిందేనని, అందుకు ఏర్పాట్లు చేసుకోవాలని జెన్‌కో అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. సచివాలయంలో జెన్‌కో ఉన్నతాధికారులతో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనుల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి యూనిట్ అక్టోబర్ 30,ఐదో యూనిట్‌ను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్లాంట్‌లో పనిచేసే కొద్దిమంది అధికారులు, సిబ్బంది జ్వరాలతో బాధ పడుతున్నారని, ఫలితంగా పనుల్లో కొంత జాప్యం జరుగుతున్నట్లు సమావేశంలో అధికారులు వివరించారు. సిబ్బంది సంక్షేమమే ప్రధానమని వెంటనే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, దోమల నివారణకు -వివరాలు2లో

## పెట్టుబడులు తేవడంలో రేవంత్ విజయం సాధించాలి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్

అమెరికాలో బిజీ బిజీగా సీఎం రేవంత్ బృందం

రేవంత్ బృందానికి న్యూయార్క్‌లో ఘనస్వాగతం





హైదరాబాద్ ఆగస్టు 4 (నిఘా న్యూస్) 11రోజుల పర్యటనలో భాగంగా అమెరికాలోని పలు నగరాలు సహా దక్షిణ కొరియాలోని సియోల్‌ను సీఎం రేవంత్ రెడ్డి బృందం పర్యటించనుంది. ఆగస్టు 14 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. ఎనిమిది రోజులు అమెరికాలో, రెండు రోజులు దక్షిణ కొరియాలో రేవంత్ రెడ్డి అండ్ టీమ్ పర్యటించబోతోంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను -వివరాలు2లో



## నేటి నుంచి గోదావరి జలాల ఎత్తిపోత

**హరీశ్‌రావు లేఖకు ప్రభుత్వం స్పందన**

**నీటి పారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా**

హైదరాబాద్ ఆగస్టు 4 (నిఘా న్యూస్) గోదావరి జలాలను సోమవారం నుంచి ఎత్తిపోయేనున్నట్లు నీటి పారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా తెలిపారు. నీళ్లు లేక వెలవెలబోతున్న జిల్లాలోని రిజర్వాయర్లకు వెంటనే గోదావరి జలాలను ఎత్తిపోసి రైతాంగాన్ని ఆదుకోవాలని రెండురోజుల కిందట మాజీ మంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ రాసిన విషయం తెలిసిందే. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ జిల్లాలోని అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ జలాశయాల్లో నీళ్లు నిండుకున్న విషయాన్ని గ్రహించి హరీశ్‌రావు తనదైన శైలిలో నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి లేఖ రాశారు. వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ఏడాది ఇదే సమయంలో రిజర్వాయర్లు నిండుకుండల్లా ఉన్నాయని, ప్రస్తుతం అడుగంటి పోయిన విషయాన్ని వివరాలతో సహా లేఖలో ప్రస్తావించారు. ఈ మేరకు ఆదివారం నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా స్పందించారు. హరీశ్‌రావు రాసిన లేఖ అందిందని తెలిపారు. రేపటి నుంచి మిడ్ మానేరు ద్వారా నీటిని ఎత్తి పోయనున్నట్లు తెలిపారు. దాంతో జిల్లా రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## దేశ వ్యాప్తంగా బంగ్లాదేశ్‌లో కర్ఫ్యూ

మొదటి పేజీ తరువాయి

శాఖ ఆదివారం సాయంత్రం దేశవ్యాప్తంగా కర్ఫ్యూను ప్రకటించింది. అలాగే, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, మొబైల్ ఇంటర్‌నెట్ సేవలను సైతం నిలిపివేశారు. ఆదివారం అవామీ లీగ్ మద్దతుదారులకు, నిరసనకారులకు మధ్య ఘర్షణల్లో 32 మంది ప్రాణాలు కోల్పోయారు. షేక్ హసీనా తన వ్యక్తిగత నివాసం గణభబన్‌లో భద్రతా వ్యవహారాలపై జాతీయ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరసనల పేరుతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వారు విద్యార్థులు కాదు ఉగ్రవాదులని, గట్టి సమాధానం ఇవ్వాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, పోలీస్, సెక్యూరిటీకి సంబంధించిన ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని భద్రతా సలహాదారు కూడా ఉన్నారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గత కొద్దిరోజులుగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 200 మందికిపైగా జనం ప్రాణాలు కోల్పోయారు. శనివారం ప్రధాని షేక్ హసీనా విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లతో సమావేశమయ్యారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను చర్చల కోసం తన ప్రైవేట్ నివాసానికి పిలిచారు. ఆందోళనకారులు ప్రధానితో ఎలాంటి చర్చలకు నిరాకరించారు. షేక్ హసీనా రాజీనామా చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదాలతో... నెత్తురోడిన హైదరాబాద్

హైదరాబాద్ ఆగస్టు 4 (నిఘా న్యూస్) హైదరాబాద్ రోడ్లు రక్తమోడాయి. ఒకే రోజు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఏపీకి చెందిన ఇద్దరు యువకులతో సహా ఐదుగురు వ్యక్తులు మృతి చెందారు. నగరంలోనే కేబుల్ బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకుల ప్రాణాలు పోయాయి. బ్రిడ్జిపై అతివేగంగా వెళ్తుండగా బైక్ అదుపుతప్పి డివైడర్‌ని ఢీకొట్టటంతో.. బ్రిడ్జిపై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మరోవైపు రాయదుర్గంలో కారు డివైడర్‌ను ఢీ కొట్టడంతో ఇద్దరు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో మరో ఇద్దరు యువకులు మృతి చెందారు. తెల్లవారుజామున జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రోహిత్, జాబ్ సెర్చింగ్‌లో ఉన్న బాల ప్రసన్న తెల్లవారు జామున మసీద్ బండ నుంచి హాఫీజ్‌పేట్ వైపు బైక్‌పై వెళుతున్నారు. కొత్తగూడ ఫ్లైఓవర్‌పై అతి వేగంగా వెళ్తుండటంతో ఫ్లైఓవర్ గోడను ఢీకొని కింది పడ్డారు. ఇద్దరి తలలకు తీవ్ర గాయాలు కావడంతో హాస్పిటల్‌కు తరలిస్తుండగా చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మరో ప్రమాదంలో ఒక వ్యక్తి చనిపోయారు. తెల్లవారు జామున కేపీహెచ్బీ- హైటెక్ సిటీ మార్గంలో యశోద హాస్పిటల్ దగ్గర ఫ్లైఓవర్‌పై లారీ ఢీకొని స్వామి శంకర్ అనే వ్యక్తి మృతి చెందాడు. ప్రవీణ్, స్వామి శంకర్ ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతివేగంగా బైకు నడపటంతో లారీ ఢీకొట్టి బైక్ వెనుక కూర్చున్న స్వామి శంకర్ ఫ్లైఓవర్‌పై నుంచి కిందపడి మృతి చెందాడు. బైకు నడుపుతున్న ప్రవీణ్ తీవ్రస్థాయిలో గాయపడగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఒక్కరోజే హైదరాబాద్ నగరంలో ఇన్ని రోడ్డు ప్రమాదాలు జరిగి ఏడుగురు చనిపోవటం ఆందోళనకరం.

## రాష్ట్రంలో జన్మించిన వారికే ప్రభుత్వ ఉద్యోగాలు

అసోం ఆగస్టు 4 (నిఘా న్యూస్) లవ్ జిహాద్ కేసుల్లో జీవిత ఖైదు విధించేలా తమ ప్రభుత్వం చట్టాన్ని తీసుకొస్తుందని అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ పేర్కొన్నారు. గువహటిలో ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ లవ్ జిహాద్ గురించి తాము ఎన్నికల సందర్భంగా మాట్లాడామని, త్వరలో దీనిపై చట్టాన్ని తీసుకొస్తామని చెప్పారు. ఇలాంటి కేసుల్లో యావజ్జీవ కారాగార శిక్ష విధించేలా చట్టంలో పొందుపరుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నూతన నివాస విధానాన్ని తీసుకొస్తుందని, ఈ విధానం ప్రకారం అసోంలో జన్మించిన వారికే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అర్హత ఉంటుందని చెప్పారు. ఎన్నికల హామీల ప్రకారం లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని, వాటిలో స్థానిక యువతకే అత్యంత ప్రాధాన్యత లభిస్తుందని స్పష్టం చేశారు. హిందూ, ముస్లింల మధ్య భూ విక్రయాలపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ తరహా లావాదేవీలను ప్రభుత్వం నిరోధించక పోయినా వీటిపై ముందుకెళ్లే ముందు సీఎం అనుమతి తీసుకోవడం తప్పనిసరి చేసిందని హేమంత బిశ్వ శర్మ పేర్కొన్నారు.

# ఎన్నికలప్పుడే తిట్టుకుందాం!

మొదటి పేజీ తరువాయి

ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం ఇంచార్జ్, కంటెస్ట్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములుతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బోనాల ఉత్సవాలు ఎంతో విశిష్టమైనవి అని బ్రిటీష్ కాలంలో ప్లేగు వ్యాధి వచ్చినప్పుడు ప్రజలతో పాటు ఆర్మీ అధికారులు కూడా అమ్మవారిని వేడుకొని బోనం సమర్పించారని అన్నారు. పాత బస్తీలో బోనాలు ఒక పండుగ వాతావరణంలో జరుగుతాయని, పాతబస్తీ ఒకే వర్గానికి చెందినదని అనే వారికి ఐక్యంగా చేసుకునే బోనాల పండుగతో అది తప్పని తెలుస్తుందని అన్నారు. గతంలో పాతబస్తీలో బీజేపీ పార్టీ సభ ఏర్పాటు చేసినప్పుడు ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టాలని బీఆర్ఎస్, ఎం ఐ ఎం పార్టీలు ప్రయత్నించాయని ఆయన ఆరోపించారు. రంజాన్ పండుగకు ప్రభుత్వం 33 కోట్ల రూపాయలు కేటాయించిందని, ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతు పలుకుతున్న జమైతే ఇస్లాంకు రెండు కోట్ల నలభై లక్షల నిధులు ఇచ్చి గొప్పగా చెప్పుకుంటున్నారని అన్నారు. ఒక వర్గం ఓట్లతో గెలిచామని చెప్పుకొనే సంస్కృతి పోవాలని, హిందూ సమాజం మేల్కొంటే తెలంగాణ రాష్ట్రంలో 80 సీట్లతో అధికారం చేబడుతామని అన్నారు. పాతబస్తీలో ఏనాడు అభివృద్ధి కోరుకోని, మతతత్వ ఎం ఐ ఎం పార్టీ గోడమీది పిల్లి మాదిరిగా ఓవైసీ ఆస్తుల రక్షణ కోసం అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి కొమ్ము కాస్తుందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏమి తేడా లేదని పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ప్రజలు ఓడించిన బీఆర్ఎస్ పార్టీ దారిలోనే ఈ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కొత్త ఆదాయ వనరులుగా ఫోర్త్ సిటీ మారబోతుందని, మహేశ్వరంలో కాంగ్రెస్ నాయకులు వేల ఎకరాలు కొనుగోలు చేశారని ఆరోపించారు. ధరణి పై కాంగ్రెస్ పార్టీ వేసిన కమిటీ ఇచ్చిన నివేదిక ఏమైందని, ధరణిపై శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. గతంలో ధరణిలో అవతవకులు జరిగాయని, ఆధారాలున్నాయని చెప్పి, అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకోక పోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ధరణి పై వేసిన కమిటీ బీఆర్ఎస్ పార్టీ అసైన్డ్, వక్ఫ్, అటవీ భూములు ఏ విధంగా దోచుకోవచ్చో నేర్పిందని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అనుసరిస్తుందని ధరణి, భూమాత రెండూ ఒకటే నని అన్నారు. ఎన్నికలలో మాత్రమే తిట్లు, విమర్శలు చేసుకోవాలని అధికారంలో కి వచ్చాక ప్రజలు, అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడాలని, మోడీని తిట్టకుండా, విమర్శిస్తే బాగుంటుందని అభివృద్ధికి సహకరిస్తే తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, ఇంద్ర సేన, జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నరసింహా రెడ్డి, బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, నాయకులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, వీరకర్ణ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి, నాయకులు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్టుబడులు తేవడంలో రేవంత్ విజయం సాధించాలి

మొదటి పేజీ తరువాయి

పెట్టుబడిదారులకు వివరించనున్నారు. ఆదివారం మంత్రి శ్రీధర్ బాబు అమెరికా బయలుదేరి వెళ్లగా సోమవారం మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యూఎస్ వెళ్లబోతున్నారు. వీరిద్దరు సీఎం బృందంతో కలుస్తారు. ఈ పర్యటనలో పలు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పెట్టుబడుల కోసం రేవంత్‌రెడ్డి విదేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి.

**న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో నగరాల్లో పర్యటన**

ఈ నెల తొమ్మిది వరకు న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో నగరాల్లో పర్యటించి పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో సీఎం రేవంత్ భేటీ అవుతారు. అమెరికాలోని ప్రవాస భారతీయులతోనూ సమావేశమవుతారు. ఈ నెల 5న న్యూయార్క్‌లోని కాగ్నిజెంట్, ఆర్సీఎం, టిబిసి, కార్నింగ్, జోయిటస్ సహా పలు సంస్థల ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ అవుతారు. 6న పెప్సికో, హెచ్‌సిఏ ఉన్నతాధికారులతో సమావేశమైన తరువాత న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ వెళతారు.

**ఐటీ కంపెనీల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొననున్న సీఎం రేవంత్**

వాషింగ్టన్‌లో ఐటీ సేవల సంస్థలు నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొంటారు. ఇక్కడ ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమవుతారు. అనంతరం డల్లాస్‌కు వెళ్తారు. ఈ నెల 7న ఛార్లెస్ స్క్వాబ్ హెడ్, మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజాను సందర్శిస్తారు. 8న కాలిఫోర్నియాలో ట్రినెట్ సీఈఓ, ఆరమ్, అమ్జెన్, రెనెసాస్, అమాట్ సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతారు. సెలెక్ట్ టెక్ యూనికార్న్స్ ప్రతినిధులతో మాట్లాడతారు. సెమీ కండక్టర్ రంగానికి చెందిన పలు సంస్థలతో రౌండ్ టేబుల్ భేటీలోనూ సీఎం రేవంత్ పాల్గొంటారు. ఈ నెల 9న గూగుల్ సీనియర్ ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ ఉండనుంది. స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ సెంటర్‌ను సీఎం రేవంత్ సందర్శిస్తారు. అమెజాన్ వైస్ ప్రెసిడెంట్, జెడ్ స్కేలర్ సీఈఓ, ఎనోవిక్స్, మోనార్క్ ట్రాక్టర్స్, థెర్మోఫిషర్ సైంటిఫిక్ ప్రతినిధులను సీఎం రేవంత్ కలుస్తారు. ఈ నెల 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియా సియోల్‌కు చేరుకుంటారు. 12న సియోల్‌లో యూయూ ఫార్మా, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీ, ఎల్ఎస్ హోల్డింగ్స్, హ్యుందాయ్ మోటార్స్ ప్రతినిధులు సహా ఆ దేశ ఉన్నతాధికారులతో భేటీ అవుతారు. 13న హాన్ రివర్ ప్రాజెక్టుపై డిప్యూటీ మేయర్ జూ యంగ్ టాయ్తో సీఎం భేటీ ఉంటుంది. 14న రేవంత్ బృందం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతుంది. దక్షిణ కొరియా పర్యటనలో సామ్‌సంగ్, ఎల్జీ సంస్థల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి బృందం చర్చలు జరపనుంది. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌కు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణలో రేవంత్ విజయం సాధించాలని ఆకాంక్షించారు. పార్టీలకతీతంగా తెలంగాణ అభివృద్ధి ముఖ్యమన్నారు కేటీఆర్.

## ఆరేళ్లలో ఆరు కి.మీ. ఫ్లైఓవర్ పూర్తి చేయలేదు

ఉప్పల్ ఆగస్టు 4 (నిఘా న్యూస్) ఉప్పల్- నారపల్లి మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ పనులను ఆదివారం సాయంత్రం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజీరేస్ యాదవ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2018లో ప్రారంభమైన ఎలివేటెడ్ కారిడార్ పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని, నిర్మాణ పనుల వల్ల రహదారి గుంతల మయంగా మారి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆర్అండ్ బీ అధికారుల తీరుపై మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆరేళ్లలో 6 కిలోమీటర్ల పై వంతెన పూర్తి చేయలేదంటే సిగ్గు చేటని వ్యాఖ్యానించారు. నారపల్లి నుంచి ఉప్పల్ వరకు రహదారి నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో చెప్పాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడిచేది ప్రజలు కట్టే పన్నుతో వంతెన నిర్మాణంలో ఆర్అండ్ బి అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఈ చర్చలో పాల్గొనేందుకు మీరు అర్హులు కారు. త్వరిత గతిన నిర్మాణ పనులు పూర్తి చేయడానికి మీ దగ్గర ఉన్న ప్రణాళిక ఏంటి గుత్తేదారుపై పూర్తి నెపం నెట్టడం కాదు. మీరు చేయాల్సిన పనిని సక్రమంగా చేయలేక పోయారు. జీహెచ్ఎంసీ, ఫారెస్ట్, కాంట్రాక్టర్ అంటూ సాకులు చెప్పొద్దని మండి పడ్డారు. ఈనెల 8వ తేదీన నిర్మాణ పనులు తిరిగి ప్రారంభిస్తామని నేషనల్ హైవే ఆర్వో తెలిపారు. సెప్టెంబరు చివరి కల్లా ఎలివేటెడ్ కారిడార్ టెండర్ పనులు పూర్తి చేయాలని, పనులు ప్రారంభించిన రెండున్నరేళ్లలోగా ఫ్లైఓవర్ పనులు పూర్తి కావాలని మంత్రి ఆదేశించారు. ఆర్అండ్ బి శాఖ అధికారులు ఎక్కువ సమయం ఫ్లైఓవర్ పనులకే కేటాయించాలని సూచించారు. పదేళ్లలో హైదరాబాద్ ను విశ్వనగరం చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పారు. ఆరేళ్లలో 6 కి.మీ కారిడార్ పూర్తి చేయలేక పోవడం తెలంగాణకు అవమానకరం. ఈ విషయంలో కేటీఆర్ సిగ్గుపడాలి.



హైదరాబాద్- విజయవాడ హైవేతో పాటు ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పై దృష్టి పెట్టాలని కేంద్రమంత్రి గడ్కరీకి విజ్ఞప్తి చేశాం. ఈ కారిడార్ అంశంపై గతంలో ఎంపీగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పార్లమెంట్లో పదిసార్లు ప్రశ్నించారు. ఆదివారం అయినా సరే అధికారులందరూ వచ్చి ఈ కారిడార్ అంశంపై రోడ్ మ్యాప్ ఇవ్వాలని కోరా. పది రోజుల్లో ఉప్పల్ నుంచి ఔటర్ రింగ్డు కలిసే వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తాం. నవంబరు మొదటి మాసంలో ఫ్లైఓవర్ పనులు మొదలు పెట్టి 18- 20 నెలల్లో పూర్తి చేస్తాం. డిసెంబరులో మూసీ పనులు మొదలు పెడతాం. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రూ.7వేల కోట్లు వడ్డీ కడుతున్నాం. సబితా ఇంద్రారెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు మంత్రి పదవి ఇస్తే ఆ తర్వాత మంత్రి పదవి కోసం పార్టీ మారారు. సభలో మహిళలు కంటతడి పెట్టలేదు, నవ్వుకున్నారు. కేసీఆర్ ప్రతిపక్ష హోదాలో ఉంటే ఉండాలి లేదా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. నవంబర్ లో అంబర్పేట ఫ్లైఓవర్ ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఓఆర్ఆర్ కట్టినాం కాబట్టే ఐటీ కంపెనీలు హైదరాబాద్ కు వచ్చాయని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

## కబ్జాదారులను బొక్కలో వేయండి

**గంజాయి విక్రయాలపై ఉక్కు పాదం మోపండి**

**సీపీ సునీల్ దత్ కు మంత్రి శ్రీనివాస రెడ్డి ఆదేశాలు**

కూసుమంచి ఆగస్టు 4(నిఘా న్యూస్) రైతుల భూములు ఆక్రమించుకుంటూ వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న కబ్జాదారులను బొక్కలో వేయాలని వారు ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలకు పూనుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఖమ్మం సీపీ ఆదివారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా శాంతి భద్రతలకు సంబంధించిన పలు అంశాలపై వారిరువురు చర్చించారు. తప్పుడు ధృవీకరణ పత్రాలను సృష్టిస్తూ ఆక్రమణలకు పాల్పడుతున్నా వారిపై దృష్టి సారించాలని సీపీకి సూచించారు. కొంతమంది ప్రభుత్వ భూములను కూడా ఆక్రమించారని



వారిని కూడా గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో గంజాయి విక్రయాలు వాడకంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. వారిపై ఉక్కుపాదం మోపాలని పేర్కొన్నారు. గంజాయి మూలంగా యువత పెడదోవ పడతున్నారని దీన్ని అంతమొందించేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ ఠాణాల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఖచ్చితంగా అమలవ్వాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## ఇందిరమ్మ పాలనలో సంతోషంగా ప్రజలు

ఖమ్మం ఆగస్టు 4 (నిఘా న్యూస్) ప్రభుత్వ భూమిని పేదలకు పంచి, వీలైనంత త్వరలో పేదల సొంతింటి కల నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఖమ్మం పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే చేసి చూపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదని మంత్రి పొంగులేటి అన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే గువ్వలగూడెంలో రూ.10 లక్షల విలువ చేసే అంతర్గత సీసీ రోడ్లు, పల్లె దవాఖానాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఈ ఏడాది కురిసిన వర్షాలకు నదులు నిండటంతో కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. రైతన్నలు వ్యవసాయ సాగును విస్తారంగా సాగించి సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ నెల చివరి కల్లా రూ.24 వేల కోట్లతో ఇందిరమ్మ ఇల్లు : ప్రభుత్వ భూమిని పేదలకు పంచి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని, ఈ నెల చివరి కల్లా రూ.24 వేల కోట్లతో ఇళ్ల నిర్మాణం చేపడతామని పునరుద్ఘాటించారు. పేదలకు త్వరలోనే రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని, నెల రోజుల వ్యవధిలోనే రూ.32 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేశామని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణిని రద్దు చేస్తామని చెప్పినట్లు వివరించిన మంత్రి, ఆ దిశగానే రద్దు చేసి మంచి సంస్కరణలతో భూసంస్కరణలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు కాకముందే ప్రతిపక్షాలు హస్తం పార్టీపై విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా వారి నిర్ణయం మారడం లేదని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడం కోసం శాసనసభలో అనేక గందరగోళాలు సృష్టించారని మంత్రి దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమ్య, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ ఛైర్మన్ శాఖమూరి రమేశ్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుండి స్వచ్ఛదనం పచ్చదనం

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా**

పాలకుర్తి ఆగస్టు 4 (నిఘా న్యూస్): ఈ నెల 5న స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమన్ని జిల్లాలో ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తారీఖు వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపునకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## షరతులెన్నయినా పెట్టండి.. బెయిల్ ఇవ్వండి ప్లీజ్

**హైకోర్టుకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రిక్వెస్ట్**

అమరావతి ఆగస్టు 4 (నిఘా న్యూస్) నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు విధించే ఏ షరతులకు కట్టుబడి ఉంటానని తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. రాజకీయ పెద్దల ప్రోద్బలంతో తనను పోలీసులు లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఏపీ హైకోర్టులో పిన్నెల్లి పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లు రేపు (సోమవారం) విచారణకు రానున్నాయి. పోలింగ్ రోజు రెంటచింతల మండలం పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేయడం, అడ్డుకోబోయిన టీడీపీ పోలింగ్ ఏజెంట్‌పై దాడి చేయడంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై పల్నాడు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. పోలింగ్ మరుసటి రోజు కారంపూడిలో అరాచకం సృష్టించడం, అడ్డుకోబోయిన సీఐపై దాడి చేసి కేసుల్లో పిన్నెల్లితో పాటు ఆయన తమ్ముడు, అనుచరులపై కేసులు పెట్టారు. ఈ నాలుగింటిలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసుల్లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని జూన్ 26న అరెస్టు చేశారు. కోర్టు రిమాండ్ విధించడంతో అప్పటి నుంచి నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్నారు. ఈ కేసుల్లో దిగువ కోర్టులో రెండు సార్లు బెయిల్ కోసం ప్రయత్నించగా న్యాయస్థానం వాటిని కొట్టివేసింది. ఈ క్రమంలో ఆయన హైకోర్టును ఆశ్రయించారు.

## జనం ఛీ కొట్టినా... జగన్ బుద్ధి మారలేదు

మొదటి పేజీ తరువాయి

జరగని రోజు ఏదైనా ఉందా అని నిలదీశారు. పల్నాడులో తెలుగుదేశం పార్టీ కార్యకర్త తోట చంద్రయ్యను నడిరోడ్డుపై గొంతు కోసి చంపింది ఎవరు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి కళ్లు మూసుకొని కూర్చున్నారా, రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగానే ఉన్నాయి. జగన్ మానసిక పరిస్థితే బాగాలేదు. అధికారం పోయేసరికి ఏం చేయాలో అర్థంకాక కూటమి ప్రభుత్వంపై అబద్ధాలతో కుట్రలు పన్నుతున్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైనింగ్ ముఠా పాలన నడిపింది మీరుకాదా జగన్ రెడ్డి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై ఇప్పుడైనా తప్పుడు ప్రచారాలు మానుకో లేదంటే వచ్చే ఎన్నికల్లో మీరు ఎమ్మెల్యేగా కూడా గెలవలేరు. ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేసినా జగన్ లో ఎటువంటి మార్పు రాలేదు. జగన్ తప్పుడు ప్రచారాన్ని జనం నమ్మే పరిస్థితుల్లో లేరు. త్వరలో వైసీపీ కార్యాలయానికి టులెట్ బోర్డు పెట్టుకోవడం ఖాయం' అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఏపీలో ఇప్పుడిప్పుడే పరిస్థితి మారుతోందని, లాం అండ్ ఆర్డర్ కంట్రోల్ లో ఉందని కూటమి నేతలు చెబుతున్నారు. గత ప్రభుత్వం పెంచి పోషించిన గంజాయి గ్యాంగ్ వల్లే అక్కడక్కడా అలజడి చెలరేగుతోందని, త్వరలోనే వీటికి చెక్ పెడతామని ఏపీ మంత్రులు పలు సందర్భాలలో చెబుతూనే ఉన్నారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ప్రజల రక్షణే తమకు ముఖ్యమని, హద్దు మీరితే పోలీసు శాఖ ఎవరినీ వదిలి పెట్టదన్నారు.

## మార్చి నాటికి యాదాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి జరగాలి: భట్టి

మొదటి పేజీ తరువాయి

చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు, కార్మికుల భద్రతకు ఎన్ని నిధులు ఖర్చు చేసేందుకైనా వెనుకాడొద్దని సూచించారు. అధికారులు, కార్మికులు స్థానికంగా నివసించేందుకు వెంటనే క్వార్టర్ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని ఆదేశించారు. స్థానికంగా నివసించేందుకు ఇబ్బందులు ఉన్నందున క్వార్టర్లు నిర్మించే వరకు మిర్యాలగూడ, దామరచర్ల నుంచి సిబ్బందిని తరలించేందుకు ప్రత్యేక బస్సులు అధికారులు సిబ్బందికి ఏర్పాటు చేయాలని చెప్పారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నుంచి బూడిద తరలింపునకు తాళ్ల వీరప్పగూడెం, దామరచర్లకు నాలుగు వరుసల బైపాస్ రోడ్డు నిర్మాణం ప్రగతిపై వారంలోగా తనకు నివేదిక సమర్పించా లన్నారు. త్వరలో ప్లాంట్‌ను సందర్శించి అధికారులు, సిబ్బందితో భేటీ అవుతానని తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి రోనాల్డ్ రాస్, జెన్‌కో డైరెక్టర్లు అజయ్, సచ్చిదానందం, వైటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ సమ్మయ్య, ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాస్, డిప్యూటీ స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండి ముషారఫ్, ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**చిలుకానగర్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆషాడ మాస బోనాలను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని బొడ్రాయి ప్రాంతంలో నీ మరల మైసమ్మ ఆలయంలో కుమ్మరి కుంట పోచమ్మ ఆలయంలో సాయిరాం నగర్ మజ్జి గౌరమ్మ ఆలయంలో, కళ్యాణ్పురి లోని ఇందిరానగర్ ,అంబేద్కర్ నగర్, పోచమ్మ ఆలయంలో అదేవిధంగా శ్రీనగర్ కాలనీలోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోనిఅన్ని అమ్మవారు ఆలయాల్లో బోనాలకు జిహెచ్ఎంసి ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, ప్రజలు ఎంతో అంగరంగ వైభవంగా బోనాల పండుగను చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, పిట్టల నరేష్, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్ బంటి గౌడ్ రవీందర్ గౌడ్ నర్సింగ్ నేత, శ్రీకాంత్ నిదాన కవి, సుభాష్ గౌడ్, ఆకాష్, కరుణాకర్, పలు ఆలయాల అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి మాతకు ఎమ్మెల్యే పూజలు

పెబ్బేరు ఆగస్టు 4 (నిఘా న్యూస్): అందరికీ చౌడేశ్వరి మాత ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆకాంక్షించారు. పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ఆదివారం చౌడేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజక వర్గంలోని ప్రజలు సుఖ శాంతులతో జీవించాలని, వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిపించాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. ఈనాటి సాంకేతిక జీవనంలో మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక చింతన మనిషికి ఎంతో అవసరమని అన్నారు. ప్రశాంత వాతావరణంలో కొలువైన అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించి ఆశీస్సులు పొందాలని ఆయన ప్రజలకు సూచించారు. తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్,రంగాపురం



రాంచంద్రారెడ్డి, సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి,యాపర్ల రాంరెడ్డి, మల్లేష్, నరసింహ్మా, వెంకట రమణ, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,దారపోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా

- **179 మంది లబ్ధిదారులకు రూ.63 లక్షల విలువైన చెక్కుల పంపిణీ**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లకు సంబంధించిన 179 మంది లబ్ధిదారులకు మంజూరైన 63 లక్షల 28 వేల విలువైన చెక్కులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తుందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని



తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం కాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, జిన్నారం మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రమోద్ గౌడ్, ఐలేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి తుమ్మల సేవా సమితి సాయం

**వలిగొండ, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ తుమ్మల నరసయ్య సేవా సమితి ఆధ్వర్యంలో అరూరు గ్రామానికి చెందిన బండారు భూపాల్ రెడ్డి ఆకస్మికంగా మరణించినందున వారి కుటుంబ సభ్యులకు కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవాసమి తి ఆధ్వర్యంలో 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. పిల్లలపై చదువులకు కూడా సహాయం అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి గౌరవ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాస్ సంతోష్ అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్ ఓబీసీ మండల అధ్యక్షుడు కనకచారి ఆరూరు మాజీ సర్పంచ్ లు జినకల దానయ్య చమ్మయ్య ఆవుల స్వామి బండారు చిన్న నరసింహారెడ్డి మహిపాల్ రెడ్డి మత్స్య సహకార సంఘం మండల అధ్యక్షుడు బండి రవికుమార్ ఆవుల అంజయ్య కసిర బోయిన నరసింహ ఎలిమినేటి



సంతోష్ కుమార్ కోయిగూర మధు మీసాల మత్స్యగిరి గడ్డల నరసింహ, ఆనందు ఎలిమినేటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు



**ఇల్లందు, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలో ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్ననాటి స్నేహితులకు, నేటి స్నేహితులందరికీ ఫ్రెండ్షిప్ బ్యాండ్లను కట్టి ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఫ్రెండ్షిప్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు. అర్వపల్లి రాధాకృష్ణ, పూల్లూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో ఏదో ఒక రిలేషన్ లేని వ్యక్తి ఉంటారేమో గానీ స్నేహితులు లేని వ్యక్తి అంటూ ఉండరన్నారు.అందరి జీవితాలలో ఖచ్చితంగా స్నేహానికి చోటు ఉంటుందన్నారు. బాధను పంచుకునేది సంతోషాన్ని పెంచేది సక్సెస్ ని సెలబ్రేట్ చేసుకునేది స్నేహితులు మాత్రమే అన్నారు. అందుకే మన జీవితంలో అత్యంత విలువైన బంధాలలో స్నేహం ఒకటని తెలిపారు. లైఫ్ లో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తోడుగా ఉండేది స్నేహితులు మాత్రమేనని. అందుకే ఇంత గొప్ప ఫ్రెండ్షిప్ డేని ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ సభ్యులతో వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షులు నరేంద్రుల అనుబాబు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు కండె రమేష్, గౌరిశెట్టి పురుషోత్తం యెలుగూరి మధుబాబు సైఫా రాజశేఖర్, ఉపేందర్ నాథ్, గందె సురేష్, నాగరాజు రమేష్ శంకర్, గుండా భాస్కర్, తాటిపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పలాసలో ఎమ్మెల్యే గౌతు శిరీషకు సన్మానం



**శ్రీకాకుళం, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** పలాస నియోజక వర్గం అభివృద్దే తన తక్షణ కర్తవ్యమని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఆదివారం వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడు గ్రామంలో మాజీ సర్పంచు అంబటి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన మన ఊరిలో – మన ఎమ్మెల్యే ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.గ్రామ తెలుగుదేశం పార్టీ పెద్దలతో కలసి పాల్గొన్న గోవిందపురం మాజీ పి హెచ్ సి చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తల ఉమ్మడి సహకారంతో నేడు ఆత్మీయ సత్కారము ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి పంచాయతీలో ఉన్న పలు సమస్యలు స్థానిక పెద్దలు విన్నవించగా, త్వరలో సమస్యలు పరిష్కారం చేస్తానని చెప్తూ,అలాగే సన్మానాలు సత్కారాలు ఏమీ అవసరం లేదని సున్నితంగా వివరించారు. మీరిచ్చిన నలభై వెలకు పైచిలుకు మెజారిటీయే అసలైన సన్మానమని ఆనందభరితంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. నియోజక వర్గ అభివృద్ధియే తన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన మేయర్



**మేడిపల్లి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చామకూర మల్లారెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. 25వ డివిజన్ లోని విహారిక, క్రాంతి కాలనీ, సాయి నగర్, సాయి హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను మేయర్ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. సాయి హిల్స్ లోని కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో కాలనీ మహిళలలు పాల్గొని కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్లకు నెలవారీ వేతనం 20 వేలు అందించారు. విద్యార్థులకు కావాల్సిన గ్రీన్ మ్యాట్, అలాగే 200 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు న్యూస్ పేపర్ ను సంవత్సర కాలం ఫ్రీగా అందించనున్నారు. పిల్లలందరికీ ఆల్పాహారం అందించారు. కార్పొరేటర్ తన నివాసంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో 25వ డివిజన్ వాసులందరూ పాల్గొని భోజనాలను స్వీకరించి తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. విహారిక కాలనీ ఆధ్వర్యంలో అమ్మఒడి అనాధ ఆశ్రమంలో ఆల్పాహారం అందించారు.

## లోకేశ్వరంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**లోకేశ్వరం, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** ఎస్సీ ఎస్టీ వర్గీకరణ బిల్లుకు సుప్రీంకోర్టు ఆమోద ముద్ర వేయడంతో లోకేశ్వరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మోడీ, ముంద కృష్ణ మాదిగ చిత్రపటాల కు పాలాభిషేకం చేసి పూలమాల వేసి హర్షం వ్యక్తంచేశారు. ఎస్సీ వర్గీకరణకు 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో అవమానాలను తట్టుకొని వర్గీకరణ కోసం బాటలు వేసిన మంద కృష్ణ మాదిగ కృషి పట్టుదలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించి మాదిగలకు ఉపకులాల హక్కులకై ఎన్నో పోరాటాలు చేసిన ఉద్యమ నాయకుడు ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాలు అన్ని వర్గాల ప్రజలకు దక్కాలని మందకృష్ణ పోరాటాన్ని గుర్తించిన ప్రధాని నరేంద్ర మోడీ వర్గీకరణకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో శంకర్,భోజన్న,లక్ష్మణ్,గణేష్, అశోక్,మోహన్,రవి,శ్రీకాంత్, అజయ్,సురేష్,నాగేష్,మహేష్,రాజు,శ్యామ్,లక్ష్మణ్, తేజ,వినోద్ ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బోనాల జాతరలో బోడుప్పల్ మేయర్ పూజలు



**బోడుప్పల్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** బోనాల పండుగ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెంగిచర్ల లోని పోచమ్మ తల్లి గుడి, కొండ పోచమ్మ గుడిని మేయర్ తోటకూర అజయ్ యాదవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి కార్పొరేటర్లు, సీసా వెంకటేష్ గౌడ్, సుమన్ నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి, కృపా సాగర్, కోఆప్షన్ సభ్యులు చంద్రన్న గౌడ్, నాయకులు కొత్త కిషోర్ గౌడ్, కొత్త విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సంప్రదాయ పండుగలో ఒకటైన బోనాల పండుగను 25వ డివిజన్ లోని క్రాంతికాలనీ పోచమ్మ, ఎల్లమ్మ అమ్మవారి దేవాలయంను మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లతో కలిసి స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి దర్శించుకుని అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

*-మేడిపల్లి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):*

## భగత్ సింగ్ నగర్ లో రేణుక ఎల్లమ్మ బోనాలు

**పూజలో పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్**



**మేడిపల్లి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో భగత్ సింగ్ నగర్ కాలనీ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ బోనాల జాతర సందర్భంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కార్పొరేషన్ లో ప్రజలందరికీ కలగాలని, సుఖ సంతోషాలతో ఉండాలని, ఎలాంటి అంటు వ్యాధులు బారిన పడకుండా అమ్మవారు ప్రజలని కాపాడాలని కోరారు. భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులకు ప్రభుత్వం తరఫున పట్టాలు ఇవ్వాలని త్వరలో సొంత ఇల్లు నిర్మించుకోవాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, సిపిఐ నాయకులు ఇస్తారి, సోమరాజు, కాంగ్రెస్ నాయకులు సి.హెచ్ మొగులయ్య ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి.నాగరాజు అధ్యక్షులు దండు మణిదీప్ కాలనీవాసులు నరేష్, మల్లేష్, మహిపాల్, రాజమ్మ, లింగయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత అయ్యప్ప దీక్ష.. మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్




**కారేపల్లి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి (ఏబిఏడి పిసి) సింగరేణి మండల అధ్యక్షుడిగా గొడుగు శీను నియమితులయ్యారు. అల్లిక రామకృష్ణ ఆధ్వర్యంలో తాంత్ర రాంప్రసాద్ గురుస్వామిచే ఆదివారం ఈ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే, జిల్లా కమిటీ అధ్యక్షులు అల్లిక రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహారావుకి కృతజ్ఞతలు తెలిపారు.

## పోచమ్మ తల్లికి కార్పొరేటర్ దంపతుల పూజలు



**ఉప్పల్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి దంపతులు బోనాలను పురస్కరించుకొని ఆదివారం పోచమ్మ తల్లిని దర్శించు కున్నారు. ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని పోచమ్మ,నల్ల పోచమ్మ దేవాలయాలలో ఆలయ కమిటీ ప్రతి నిధులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఇప్పటికే రజిత రెడ్డి ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లను చేయించారు.

## కుచారం రోడ్డుకు మరమ్మత్తులు



**మనోహరాబాద్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామ పరిధిలోని రహదారి చిన్నపాటి వర్షాలకు చిత్తడి చిత్తడి అయినందున వచ్చిపోయే వాహనదారులకు అంతరాయం ఏర్పడడం గమనించిన కూచారం బీజేపీ నాయకుడు ముచ్చేటి అంజనేయులు యాదవ్ కూచారం నుండి తండాకు వెళ్లే రహదారికి తన సొంత నిధులను వెచ్చించి టిప్పర్ ల ద్వారా మట్టిని పోయించడం జరిగింది. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చిపోయే ప్రయాణికులకు వాహనాదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఇట్టి మట్టిని పొయించడం జరిగింది, కానీ ప్రభుత్వం తక్షణమే స్పందించి అధ్వాన స్థితిలో ఉన్న ఈ రహదారిని ప్రభుత్వ నిధులచే త్వరలో రోడ్డు పనులను ప్రారంభించాలని లేనిపక్షంలో కూచారంలోని గ్రామ ప్రజలు అందరూ కలిసి ధర్నాకు దిగి నిరసన వ్యక్తం చేస్తామని వారు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



**అడ్డగూడూరు, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** ఎన్నికలు ఏవైనా ఎప్పుడైనా కాంగ్రెస్ దే విజయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గెలిచిన వెంటనే ఈ ఊరుకు 20 లక్షల సీసీ రోడ్లకు గట్టుసింగారం రోడ్డుకు మొరం పోయుటకు మూడున్నర లక్షలు నిధులు మంజూరు చేసిన గ్రామ అభివృద్ధికి, ప్రజలకు ఆపదలో అందుబాటులో ఉంటానన్నారు, నాఊరు పక్కన ఊరు అభివృద్ధికి సహకరిస్తామన్నారు. నేనే గెలవకపోతే బిక్కేరు వాగులో ఇసుకంతా లూటీచేసేవారేనని ఈప్రాంతం ఎడారిగా మారేదని పంటలు వేసుకోలేని పరిస్థితి ఏర్పడేదని ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే నన్ను ఆదరించి మీ గ్రామం నుండి మెజారిటీ ఇచ్చినందుకు గ్రామస్తులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల విజ్ఞప్తి మేరకు లక్ష్మీదేవికాల్వ నుండి గట్టుసింగారం రోడ్డుకు బీటీ చేయుటకు, సబ్బు గూడెం రోడ్డుకు కంకర, మర్లపాయ రోడ్డు పార్మేషన్, ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి చేయుటకు స్మశాన వాటిక వరకు సిసి రోడ్డు, గ్రామ పంచాయతీ కార్యాలయంకు అదనపు గదులు, గ్రంథాలయ నిర్మాణానికి, చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు నిర్మాణానికి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ ఆగస్టు 15 లోపు రెండు లక్షల వరకు పూర్తి కాబోతుందని ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి అని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు నల్లమాద దేవయ్య కుటుంబానితో పాటు చౌల్లరామారం గ్రామానికి చెందిన రాముకు అందజేశారు. తదనంతరం గ్రామానికి చెందిన బండి మహంకాళి, పనుమటి పెద్ద రామ నర్సమ్మ ఇటీవల మరణించగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, బాధిత కుటుంబ సభ్యులకు ఐదు వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఈరోజు ఫ్రెండ్ షిప్ డే ఈ గ్రామంలో మీకు స్నేహితులు ఎవరని అడుగగా నాకు మంచి మిత్రుడు మారోజు మల్లయ్య అని తెలిపారు. తొలుత గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టారు. కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గజమాలతో ఘనంగా సన్మానించి ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు దామెర్ల వీరయ్య కన్నెబోయిన గంగరాజు బొమ్మగాని భద్రయ్య అక్కనపల్లి నర్సయ్య, పొన్నాల భాస్కర్ మాధ వెంకన్న అక్కనపల్లి నాగరాజు పొన్నాల వీరయ్య,పొన్నాల వెంకన్న, కంచుగట్ల వీరభద్రి, ఆకారపు వెంకన్న నీలగిరి అంతయ్య, దామెర్ల సైదులు, దామెర్ల పిచ్చయ్య కన్నెబోయిన లింగమల్లు ఆటో నర్సయ్య పొన్నాల మహేష్, బాసాని చిరంజీవి బొమ్మగాని రమేష్, అక్కనపల్లి సతీష్, నీలగిరి శ్రీను, బండి మధు, బండి యాదయ్య, నల్లమాద సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఆలయ కమిటీ



**ఉప్పల్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** బోనాల పండుగను పురస్కరించుకొని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం ఉప్పల్, హెచ్ బి కాలనీ డివిజన్ లలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. నల్ల పోచమ్మ పోచమ్మ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ తల్లుల ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, దుబ్బ నర్సింహ్మారెడ్డి, గుమిడెల్లి నారాయణ, సల్ల వీరారెడ్డి, బి.అంజయ్య గుప్త, సల్ల రాజిరెడ్డి లతోపాటు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రక్కన గుంతలు పట్టించుకునే వారెవ్వరు

### ప్రమాదపు అంచున వాహనదారులు



**ఇల్లందు, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం బాలాజీ నగర్ పంచాయతీ కార్యాలయం ప్రక్కన గత ప్రభుత్వంలో కాంట్రాక్టు పనులు నిమిత్తం ప్రధాన రహదారి నుండి గ్రామంలోకి వెళ్లే రోడ్డు ప్రక్కన పెద్దగా గుంతలు తీసి వదిలేశారని రోడ్డు వెంట నిత్యం పాదచారులు. స్కూల్ పిల్లలు, వాహనదారులు ప్రయాణిస్తారని వర్షాకాలం కావడంతో గుంతలలో నీరు నిండి ఉండడంతో అవి ప్రమాదంగా మారాయంటున్నారు.కాంట్రాక్టు పనులు నత్తనడకగా సాగుతుండడంతో తీసిన గుంతలు వదిలేసిన వైనంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిచ్చి మొక్కలు పెరగడంతో రాత్రి వేళలో గుంతలు కనిపించక పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందంటున్నారు.నెలలు గడుస్తున్న ఎలాంటి సూచిక బోర్డు ఏర్పాటు చేయలేదంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

### ఇల్లందు డీఎస్పి చంద్ర భాను



**ఇల్లందు, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ లో మాదకద్రవ్యాల నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించి మత్తు పదార్థాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తు చెడగొట్టుకోవద్దని అన్నారు. గంజాయి గురించి సమాచారం ఇవ్వాలని అలాగే తాగే వారి గురించి అమ్మే వారితో పాటు రవాణా చేసే వారి గురించి సమాచారం ఇవ్వాలన్నారు. అట్టి సమాచారం తెలియపరిచిన వాళ్ళ పేర్లు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ. ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

## పదిమంది పేకాట రాయుళ్ల అరెస్ట్

**రామంతపూర్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్టయిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామంతపూర్ సాయి కృష్ణ నగర్ లో మూడు అంతస్తుల ఇంట్లో చింతల అరుణ్ కుమార్ (30)అనే వ్యక్తి అద్దెకు ఉంటున్నాడు.తన ఇంట్లో పదిమంది పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచార మేరకు శనివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఎస్బి పోలీసులు, ల్యాండ్ ఆర్డర్ పోలీసుల సౌజన్యంతో ఆ ఇంటి పై దాడి చేయగా పదిమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారు.వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి నికర నగదు 72,300, ప్లేయింగ్ కార్డ్స్ 20 సెట్లు, మొబైల్ ఫోన్లు 10,స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పేకాట స్థావరంపై దాడి చేసిన ఎస్బి ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, ల్యాండ్ ఆర్డర్ ఎస్ఐ చిరంజీవి,ఎస్బి హెడ్ కానిస్టేబుల్ కృష్ణంరాజు,ఎస్బి కానిస్టేబుల్ తౌసిఫ్ పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై డ్రైవర్లకు అవగాహన

### ముస్తాబాద్ ఎస్సై గణేష్



**ముస్తాబాద్, ఆగస్ట్ 4 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎస్సై గణేష్ ఆధ్వర్యం లో ప్యాసింజర్ ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని పేర్కొన్నారు. తాగి కాని అతివేగంగా కాని వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణం కావద్దని సూచించారు. ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరి కుటుంబాలతో ఆనందంగా ఉండాలని కోరారు.

# ఆర్లపెంట జలపాతం వద్ద స్నేహితుల సందడి





## జలపాతం వద్ద పెరిగిన పర్యాటకుల తాకిడి

**దమ్మపేట, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలంలోని ఆర్లపెంట అడవుల్లో సహజ సిద్ధంగా ఏర్పడ్డ జలపాతం పర్యాటకులకు కనివిందు చేస్తుంది.మండల కేంద్రానికి 15కి.మీ దూరంలో ఆర్లపెంట నుండి తిరుమలకుంట వెళ్లే మార్గమధ్యంలో దట్టమైన అడవి ప్రాంతంలో బండరాలను చీల్చుకుంటూ ఎగువనుండి వస్తున్న వరదనీరుతో సహజసిద్ధంగా ఏర్పడ్డ ఈ జలపాతాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. వంపులు తిరిగిన కొండల మధ్య నుంచి పారే నీటిలో స్నానాలు చేస్తూ, ఈత కొడుతూ యువకులు ఉత్సాహంగా గడుపుతున్నారు.తాజాగా ఆగస్టు నెలలో వచ్చే మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం కావడంతో ఆర్లపెంట అడవుల్లోని జలపాతం వద్ద సందర్శకుల తాకిడి పెరిగింది. స్నేహితుల దినోత్సవం కావడంతో జలపాతం వద్ద యువకులు పెద్ద సంఖ్యలో చేరి ఆనందంగా గడిపారు. ఫోటోలు దిగుతూ వీడియోలు తీస్తూ ఉత్సాహంగా గడిపారు.వాస్తవానికి ఆర్లపెంట గ్రామంలోని గండి ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద ప్రతి ఆదివారం వందల సంఖ్యలో భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం కుటుంబ సభ్యులంతా కలిసి దగ్గరలోని ఈ జలపాతం వద్ద చేరి ఆనందంగా గడుపుతారు. అయితే ఈ ఆదివారం స్నేహితుల దినోత్సవం కావటంతో మరింత సందడిగా మారింది. వాస్తవానికి ఈ సహజ సిద్ధ జలపాతాలు గత మూడేళ్ళ క్రిందట ప్రాచుర్యంలోకి వచ్చినప్పటికీ పర్యాటకంగా గుర్తింపు నోచుకోవడంలో మాత్రం వెనుకబడ్డాయి.ప్రతి ఆదివారం ఈ జలపాతం వద్ద ఆనందంగా గడుప టానికి పర్యాటకులు వస్తున్నప్పటికీ స్థానిక అటవీశాఖ అధికారులు కానీ స్థానిక పర్యావరణ శాఖ అధికారులు కానీ ఈ జలపాతాలను పట్టించుకోవటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తపరిచారు. ముఖ్యంగా అశ్వరావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాల్లో ఎక్కడా లేని విధంగా సహజ సిద్ధంగా ఏర్పడి, ప్రకృతి రమణీయంగా బండ రాళ్ళ మధ్యనుండి జారే ఈ జలపాతాలకు గుర్తింపు లేక అడవుల్లోనే ఒంటరిగా మిగిలిపోయాయి. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు జలపాతంపై ప్రత్యేక శ్రద్ధ చూపితే తమ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని తద్వారా స్థానిక గిరిజనులకు ఉపాధి దొరకటమే కాకుండా మండలంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఏర్పడి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# వయనాడు వరద బాధితులను ఆదుకోండి



### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 4 (నిఘా న్యూస్):** కేరళ వయనాడు వరద బాధితులను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి కోరారు. ఇటీవలే అకాల వర్షాలు, వరదల ముంపుతో కేరళ రాష్ట్రంలోని వయనాడు ప్రాంతంలో వందలాది కుటుంబాలు ఆగమయ్యాయని, వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయిన వారికి తమ వంతు ఆర్థిక సహాయం చేయాలనీ కోరుతూ శనివారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల ప్రధాన రోడ్డు పైన విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మానవత్వం కలిగిన ప్రతి ఒక్కరు తమకు తోచిన విదంగా ధన, వస్తు రూపేణా సహాయ సాకారం చేయాలనీ మేము చేస్తున్న విరాళాలు తక్షణమే వరద బాధితులకు పంపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్ నాయక్, యేశాల నర్సింహా, నాగవల్లి యాదగిరి పి.సైదులు, దూపం నిరంజన్, కామిల్ల చందన,తైలి మధు,బిచ్చు నాయక్, లక్ష్మి, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# వయనాడ్ బాధితుల కోసం విరాళాల సేకరణ



### సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి

**వలిగొండ, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** భువనగిరి జిల్లా వలిగొండ మండలం ప్రకృతి వైపరీత్యంతో కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి మరణించిన 300 పైగా కుటుంబాలకు మరియు గాయాలపాలై వైద్యాన్ని అందుకుంటున్న క్షతగాత్రులకు, నిరాశ్రయులకు అండగా నిలిచి ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం రోజున పులిగిల్ల గ్రామంలో కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ దేశంలో పర్యాటక ప్రాంతంగా ఉన్నటువంటి కేరళను ప్రకృతి వైపరీత్యాలతో కురుస్తున్న అకాల వర్షం కారణంగా వయనాడ్ ప్రాంతంలోని ప్రజల జీవితాలను చిన్నభిన్నం చేసిందన్నారు సుమారు 300 పైగా ప్రజలు ఇప్పటికే మరణించారని అనేకమంది గాయాలతో ప్రాణాలను కాపాడుకున్నారని అనేకమంది తమ ఇండ్లను కుటుంబాలను కోల్పోయి నిరాశ్రయులై ఉన్నారని వారందరికీ అండగా నిలవాల్సిన అవసరం ప్రస్తుత సమయంలో ఉందని వారిని ఆదుకునేందుకు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ దేశవ్యాప్తంగా ఈనెల 4,5 తేదీల్లో విరాళాల సేకరణ నిర్వహించాలని పిలుపు నిచ్చిందన్నారు. ప్రజలను ఆదుకునేందుకు కేరళ రాష్ట్ర వామపక్ష ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తుందన్నారు. కష్ట కాలంలో ఉన్న కేరళ రాష్ట్రాన్ని బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికే అనేకమంది సినీ నటులతో పాటు తమిళనాడు ప్రభుత్వం ముందుకొచ్చి విరాళాన్ని ప్రకటించిందని ప్రజలందరూ మానవతా దృక్పథంతో కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ముందుకు రావాలని తమకు వీలైన మేరకు ఆర్థిక సహకారాన్ని అందించాలని కోరారు సిపిఎం పార్టీ సేకరించిన విరాళాలను జిల్లా రాష్ట్ర కమిటీల ద్వారా కేరళ బాధితులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి,సిపిఎం నాయకులు దొడ్డి బిక్షపతి, వడ్డమాని వెంకటయ్య, కొమ్మిడి సత్తిరెడ్డి, ఈర్ల రమేష్ మారబోయిన ముత్యాలు, వడ్లకొండ శంకరయ్య, బొడ్డు రాములు, వడ్డేమాన్ మధు, వేముల నాగరాజు, వరికుప్పల శంకరయ్య, వేముల అనిల్, వేముల నర్సింహా, వరికుప్పల బాబు,వేముల టెండూల్కర్, వేముల జ్యోతి బాబు, దయ్యాల నరసింహ, వనం యాదయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధి గీతానగర్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వేడుకలు జరిపారు. శుభాకాంక్షలు చెప్పి సంతోషాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా స్నేహబంధం గొప్ప తనాన్ని గుర్తు చేసుకున్నారు.

*-మల్కాజిగిరి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):*

## నాగ మైసమ్మ దేవాలయం వద్ద అన్నదానం



**అంబర్ పేట్, ఆగస్ట్ 4 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ న్యూ ప్రేమ్ నగర్ లోని శ్రీ బంగారు నాగమైసమ్మ అమ్మవారికి ఆదివారం మారు బోనాన్ని సమర్పించారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు వల్లపు శ్రీశైలం యాదవ్,వల్లపు మాధవి దంపతులు అమ్మవారికి మారు బోనాన్ని సమర్పించారు. అనంతరం వల్లపు శ్రీశైలం యాదవ్, వల్లపు మాధవి దంపతుల ఆధ్వర్యంలో దేవాలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగరాజు యాదవ్, మనోహర్, మురళీ, శ్రీను, విక్రమ్ సత్యనారాయణ, సంతోష్, వేణు, లావణ్య, సాయికృష్ణ యాదవ్, పారే పెల్లి పద్మ, విష్ణు రామారావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమ గూడలో ఎమ్మెల్యే పర్యటన



**కుర్మ గూడ, ఆగస్ట్ 4 (నిఘా న్యూస్):** కూర్మ గుడ డివిజన్ పరిధిలోని ఆల్ జబ్రి కాలనీలో కొనసాగుతున్న రోడ్డు పనులను ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ పరిశీలించారు. పనులు పురోగతిపై అధికారులతో మాట్లాడే వివరాలు తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని, పనుల్లో తప్పకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంఐఎం కార్పొరేటర్ షఫత్ అలీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణ కోటికి.. గొంతు తడిపె జలాధారం ఇంకుడు గుంతలు

### గాంధీ సంస్థల చైర్మెన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్ట్ 4 (నిఘా న్యూస్):** ఇంకుడు గుంతలు సమస్త ప్రాణికోటికి గొంతు తడిపె జలాధారం అని గాంధీ సంస్థల చైర్మెన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. గాంధీ భవన్ కేంద్ర కార్యాలయంలో ఇంకుడు గుంతల సమన్వయకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ వర్షపు నీరు ఎంతో విలువైనది అని సహజ వనురులు అయిన నీరు, గాలి సర్వ జీవరాశులకు జీవాధారమని, ప్రతి పౌరుడు సమాజిక బాధ్యతగా బాగస్వాములై జలమండలి చేస్తున్న జల యజ్ఞంలో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోని భవితరాలకు ఆదర్శం కావాలని, మానవలోక మనగడకు నీరు అత్యంత ప్రాధాన్యం అని పిలుపునిస్తూ సమన్వయ కర్తలకు చైతన్యం కల్గించారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, చైతన్య రెడ్డి సుబాష్ చంద్ర సౌజన్య, పవన్ గణేష్, నవీన్ సతీష్, శివా రెడ్డి శ్రీకాంత్ నాయక్, రఘు రామ్ పాల్గొన్నారు.



**నల్లకుంట డివిజన్ లోని రత్న నగర్ శ్రీ ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ దేవాలయంలో మారు బోనం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు.**

*-నల్లకుంట, ఆగస్ట్ 4 (నిఘా న్యూస్):*

# అమ్మవారికి మారు బోనం సమర్పణ



**అంబర్ పేట్, ఆగస్ట్ 4 (నిఘా న్యూస్):** మోర పండిత్ ముదిరాజ్, మోర విజయలక్ష్మిలా ఆధ్వర్యంలో ఆదివారం అంబర్ పేట మహంకాళి అమ్మవారికి మారు బోనాన్ని సమర్పించారు. బొడ్రాయి(పోత లింగన్న దేవాలయం) సమీపంలోని ఇంటి నుంచి పండిత్ ముదిరాజ్ కూతుర్లు స్రవంతి, శ్రావణిలు కుటుంబ సభ్యులతో కలిసి డప్పు చప్పుళ్ళ నడుమ బోనాన్ని తీసుకెళ్లి మహంకాళి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మోర మాణిక్య ప్రభు ముదిరాజ్, మోర అర్చన ముదిరాజ్, మోర నవీన్ ముదిరాజ్, దుద్దాల శివశంకర్ ముదిరాజ్, జహంగీర్ సూర్యవంశీ తదితరులు పాల్గొన్నారు.

# బోయపాటి శ్రీనుకు స్నేహితుల సన్మానం



**రామడుగు, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** ప్రముఖ సినీ డైరెక్టర్ బోయపాటి శ్రీను రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని శివాలయాన్ని దర్శించి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత అల్వాల విష్ణు బోయపాటి శ్రీనుకు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కిరణ్ కుమార్ యువకులు కొలిపాక కమలాకర్, గుండి రాజేశ్వర్, కొలిపాక మల్లేశం, ప్రవీణ్, చందు, మనోజ్, సంపత్ తదితరులున్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన.. గుట్కా ప్యాకెట్లు స్వాధీనం



**వలిగొండ, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోనీ మెయిన్ రోడ్డు లో గల సైదాని పాన్ షాపు దగ్గర వెళ్లగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పోలీసులను చూసి తప్పించుకొని వెళ్లడానికి ప్రయత్నించగా అతన్ని పట్టుకొని విచారించగా అతని పేరు గులాబ్ సైదాని తండ్రి దస్తగిరి వలిగొండ పాన్ షాప్ నడిపిస్తూ ఉంటాడని అతని వద్ద అక్రమంగా నిల్వ ఉంచి గుట్కా ప్యాకెట్లు అమ్ముతు అక్రమ లాభాలు గడిస్తున్నాడని ఇద్దరు వ్యక్తుల సమక్షంలో వాంగ్మూలం ఇచ్చినాడు. అతని పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీస్ అధికారులు తెలిపారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం




**పటాన్ చెరు, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** కండరక్షీణత వ్యాధి బాధితుల సంఘం, యువచైతన్య ఇస్నాపూర్ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ (టీఎండీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ కేకును కట్ చేశారు సంఘం సభ్యులందరు ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ బ్యాండులను కట్టుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ ఓ.డి.ఎఫ్ డిసబుల్ ఎంప్లాయిస్ సెక్రటరీ అన్వర్ సాబ్, బాపు వెంకన్న, వెంకోబా యువ చైతన్ ఇస్నాపూర్ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు కంచిగారి మహేష్, కార్యదర్శి కంజర్ల జ్యోతి, కంచిగారి శ్రీనివాస్, పరిపూర్ణ, పద్మ, హబీ సుల్తాన బుజ్జి మహేష్, సిద్ధప్ప, రాము అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందీప్ గౌడ్



**మేడ్చల్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ 17వ వార్డుకు చెందిన ఉప్పలాంచి వీరేష్ కు 10,500, సాజిదా బేగం కు 21 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలను మాజీ మంత్రివ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సందీప్ గౌడ్ మాట్లాడుతూ ఆపదలో వుండి,ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి ఆర్ ఎస్ నాయకులు సందీప్ గౌడ్ మహేష్ యాదవ్ సంతోష్ గౌడ్, రేవంత్ సాయిరెడ్డి బాబు అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందే రాజకీయాలు.. ఇక అభివృద్ధిపైనే దృష్టి






- అధికారులు నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు
- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**పాకాల, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ మండల సర్వసభ్య సమావేశంకు ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. మండల అధికారులు ఒక్కొక్కరుగా పరిచయం చేసుకుంటూ వారి ప్రభుత్వ పథకాలను వివరించారు. అభివృద్ధికి కావలసిన పలు విషయాలపై చర్చించారు. అధికారులు గత ప్రభుత్వంలో మొదలుపెట్టి పూర్తిగాని పనుల గురించి ప్రస్తావించారు. రెవెన్యూ డిపార్ట్మెంట్, ఎంపీడీఓ, ఎలక్ట్రికల్, వైద్య సిబ్బంది, వైద్యులు,ఎక్సైజ్, పసు సంవర్ధక, ఆర్టీసీ,ఆర్అండ్ బి,విద్యుత్,పోలీసులు పలు శాఖల అధికారులు సమావేశంలో పాల్గొని మండలంలోని సమస్యలను, పెండింగులో ఉన్న పనులను,జరుగవలసిన అభివృద్ధి గురించి వివరించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన పలు వాగ్దానాలు వాటి పరిష్కార దిశగా అధికారులు అడుగులు వేయాలని అంతేకాకుండా ఎన్నికలకు ముందు మాత్రమే రాజకీయం. ఆ తరువాత నియోజకవర్గ అభివృద్ధి నాకు ముఖ్యం అని ఎమ్మెల్యే నాని స్పష్టం చేశారు. అధికారులు, నాయకులు తెలిపిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వాటి నిధుల సేకరణ కొరకై ఇప్పటికే ప్రతిపాదనలు పూర్తి చేసినట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఎంత వ్యయం అవసరమో అంచనా వేయాలని అధికారులను కోరారు. పార్టీలకు కులమత వర్గాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అన్ని గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరచాలని, కనీస మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. అధికారులు పార్టీలకు అతీతంగా పనిచేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని దిశానిర్దేశం చేసారు.ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న మంత్రి పార్థ సారథి



**తిరుమల, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సమస్యలపై అలు పెరగక పోరాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ కి ఆ తిరుమల ఏడు కొండల స్వామి ఆశీస్సులు అండదండలు ఉండాలని శ్రీవారిని కోరుకున్నానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి పేర్కొన్నారు. నేటి ఆదివారం విఐపీ విరామ సమయంలో మంత్రి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అల్పాదాయ వర్గాలకు చెందిన పేద ప్రజలకు, అలాగే జర్నలిస్టులకు కూడా తక్కువ ధరతో ఇల్లు అందించాలని సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గృహ నిర్మాణ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ఆదివారం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రి కి, మంత్రి లోకేష్ కి ఆ దేవదేవుడు ఏడు కొండల స్వామి వారి ఆశీస్సులు అండదండలు ఉండాలని కోరుకున్నానని మంత్రి తెలిపారు. టిడ్కో ఇల్లు, పిఎంఎవై కింద పురోగతిలో ఉన్న ఇల్లు, పెండింగ్ ఇళ్ళ నిర్మాణాలను ఒక ప్రణాళిక బద్ధంగా లక్ష్యాలను నిర్దేశించుకుని ఒక సంవత్సరంలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందచేసేలా ముఖ్యమంత్రి చేసిన సూచనల మేరకు లక్ష్య సాధన పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందజేస్తామని తెలిపారు. అనంతరం మంత్రి తిరుపతి చేరుకుని స్థానిక కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణం కానున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**నాగార్జునసాగర్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** నాగార్జున సాగర్ ప్రాజెక్టు రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యంతో నిండే అవకాశం ఉన్నందున ఉదయం 8 గంటలకు నాగర్జున సాగర్ ప్రాజెక్టు రేడియల్ క్రస్ట్ గేట్లను ఎత్తివేయనున్న దృష్ట్యా ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ప్రజలేవరు నదిలోకి స్నానానికి వెళ్లవద్దని,యువకులు ఈత కొట్టేందుకు నదిలోకి వెళ్లవద్దని, అదేవిధంగా పశువులు, మేకలు, గేదలు వంటి వాటిని నదిలోకి తీసుకువెళ్ల వద్దని ఆయన కోరారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు భారీ వరద కొనసాగుతున్నదని, ఏ సమయంలోనైనా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ రిజర్వాయర్ పూర్తి నీటి నిలువ సామర్థ్యానికి చేరుకుంటుందని తెలిపారు.ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం 312.505 టీఎంసీల కు గాను, ఇప్పటివరకు 266.358 టీఎంసీల సామర్థ్యానికి చేరిందని, శ్రీశైలం ప్రాజెక్టు నుండి వరద ఉధృతి కొనసాగుతున్న దృష్ట్యా నాగార్జునసాగర్ ప్రాజెక్టు రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం ఏ సమయంలోనైనా చేరుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సోమవారం ఉదయం 8 గంటలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా సుమారు రెండు లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ భాగానికి వదిలి వేయడం జరుగుతున్నదని తెలిపారు. అంతేకాక శ్రీశైలం సాగర్ ప్రాజెక్టు నుండి వచ్చే వరదను దృష్టిలో ఉంచుకుని నీటి విడుదల ఉంటుందని తెలిపారు. అందువల్ల నాగార్జునసాగర్ దిగువ ప్రాంతంలో ఉన్న ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# వర్షాకాలం చర్మ వ్యాధులతో అప్రమత్తం

## చర్మ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్.పద్మ



**వికారాబాద్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** వర్షాకాలంలో చర్మ వ్యాధులు అధికంగా సంక్రమించడానికి ఆస్కారం ఉందని చర్మ వ్యాధి వైద్య విభాగపు అధికారిణి చర్మ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ ఎ.పద్మా వెల్లడించారు. వర్షాకాలం చర్మ వ్యాధులలో భాగంగా చర్మ వ్యాధి ఎలర్జీ, చర్మం పల్చబడి ఎలర్జీ లు, చర్మ ఇన్ఫెక్షన్లు రావడానికి అధిక ప్రమాదం ఉందనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రధానంగా తామర, గజ్జి చర్మ వ్యాధులు సంక్రమిస్తాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో అస్వస్థతతో గురై ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు సంబంధిత వైద్య నిపుణులు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా చర్మ వ్యాధి సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు చర్మవ్యాధి వైద్య నిపుణులు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలంలో రోజుకు 40 మంది వరకు చర్మవ్యాధి సమస్యలతో ఆస్పత్రికి సందర్శిస్తున్నారని పేర్కొన్నారు. ఈ చర్మ వ్యాధులు ముఖ్యంగా వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు సంక్రమించడానికి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. విద్యార్థులలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది కావున చర్మ వ్యాధులు త్వరగా వ్యాపించడానికి అవకాశాలు ఉంటాయని వివరించారు. ఒకరి వస్త్రాలు ఇంకొకరు ధరించడం ఒక కారణమని తెలిపారు. అదేవిధంగా దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న మధుమేహ వ్యాధిగ్రస్తులకు, రక్తపోటు అనారోగ్య సమస్య ఉన్నవారికి, తదితర దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారికి, వృద్ధులకు, వర్షంలో అదికంగా తడిచే వారిలో ఈ చర్మ వ్యాధులు త్వరితగతిన సంక్రమిస్తాయని తెలియజేశారు. ఆరోగ్య నియమావళిలో భాగంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వర్షాకాలంలో వర్షంలో తడవకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా జనసాంద్రత అధికంగా ఉండే ప్రదేశాలలో ఉన్నప్పుడు మాస్క్ లు ధరించడం, వ్యక్తిగత దూరం పాటించడం గుర్తుంచుకోవాలని స్పష్టంగా వివరించారు. చర్మ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే చర్మవ్యాధి వైద్య నిపుణులను సంప్రదిస్తే డాక్టర్లు తగిన మాత్రలు, క్రీములు వినియోగించాలని సూచించడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్లు సూచించిన మాత్రలు, క్రీములు, వాడుకుంటూ వ్యక్తిగత పరి శుభ్రత తప్పనిసరి పాటించడం విస్మరించకూడదని పునరుద్ఘాటించారు. అందరూ ఆరోగ్య నియమావళి పాటించి, ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# వెల్దేవి గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి



**అడ్డగూడూరు, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** వెల్దేవి గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరిద్ధరించాలని వెల్దేవి, అజింపేట గ్రామనికి చెందిన పలువురు నాయకులు తుంగతుర్తి శాసనసభ్యులు సామేలుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదగిరిగుట్ట డిపో బస్సు మోత్కూరు కొండగడప, పాటిమట్ల వయా దాచారం రాపాక గ్రామాల మీదుగా కొండపేట అజింపేట వెల్దేవి గ్రామానికి రోజుకు నాలుగు సార్లు ఆర్టీసీ నడపడం వలన గ్రామాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటదని, బస్సులు నిలిపేయడం వలన ఈ గ్రామాల ప్రజలు పాటిమట్ల క్రాస్ రోడ్డుకి వెళ్లి ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. విద్యార్థులకు మహిళలకు అనేక ఇబ్బందులు అవుతున్నాయని కావున ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్టీసీ అధికారులకు దృష్టికి తీసుకెళ్లి బస్సును పునరుద్ధరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొమ్మగాని సైదులు, లింగయ్య,వెంకన్న మంటిపల్లి గంగయ్య, బోడ యాదగిరి, రామదాసు, నిమ్మల నరసింహ, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బోనాల ఉత్సవాలలో భాగంగా టీడీపి అధికారప్రతినిధి ప్రొఫెసర్ జ్యోత్స్న గూడపాటి ఫౌండేషన్ చైర్మన్, శరత్ అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు పబ్బతి శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అంతగళ్ల అశోక్ ,ఉప్పల్ నియోజగవర్గ తెలుగు యువత అధ్యక్షులు బజారు హేమంత్ గౌడ్, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు సాయి నాగార్జున, సన్నీ జూపల్లి, ప్రదీప్ వాసిరెడ్డి, శివ కెపి, విజయ్, అంకమ్మరావు, సాయి పసల ప్రసాద్, రామ్మోహన్ పాల్గొన్నారు.

*–చిలుకా నగర్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):*

# ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వినోద్ నాయక్



**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 4 (నిఘా న్యూస్):** ఏఐఎస్ఎఫ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా భూక్యా వినోద్ నాయక్ ఎన్నికయ్యారు. శనివారం జరిగిన రంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండలం నుంచి విద్యార్థి నాయకుడు భూక్య వినోద్ నాయక్ సిపిఐ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకుల సహాయ సహకారంతో ఎన్నికైనట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నికకు సహకరించిన నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# బేడ బుడగ జంగం.. యువజన అధ్యక్షుడిగా పురాణం రమేష్



**రామడుగు, ఆగస్ట్ 4 (నిఘా న్యూస్):** రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం యువజన కమిటీ ఎన్నికలను వారి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మాజీ వార్డు సభ్యులు పురాణం రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కళ్లెం విజయ సిద్ధార్థ, పురాణం సంపత్, ఉపాధ్యక్షులుగా భూతం మల్లేష్, తూర్పాటి అనిల్, ప్రధాన కార్యదర్శిగా విభూతి మహేందర్, కోశాధికారులుగా కళ్ళెం తిరుపతి, చల్ల కుమార్, సలహాదారుడుగా టేకు గోపి, కిన్నెర యాదగిరి, కళ్లెం వెంకటేష్, కళ్లెం శివాజీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు బాధ్యతలు అప్పగించిన కుల సంఘానికి యువతకు ప్రత్యేక, ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కులం అభివృద్ధికి సమస్యల పోరాటానికి తమ వంతు పాటు పడతామని తెలిపారు.

# కరాటేలో మెడల్స్ సాధించిన విద్యార్థులు




**రామడుగు, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** గౌరు నారాయణరెడ్డి మెమోరియల్ కప్ మొదటి నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీలను కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రాజశ్రీ గార్డెన్ లో నిర్వహించారు. ఈ పోటీలలో రామడుగు మండలానికి చెందిన ఏడుగురు విద్యార్థులు సాధించినట్లు ఉచిత కరాటే శిక్షణ నిర్వాహకులు, చొప్పదండి నియోజకవర్గ నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక సేవ అధ్యక్షులు జెట్టిపల్లి అనిల్ కుమార్ తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులలో జెట్టిపల్లి శ్రీశాన్ గోల్డ్ మెడల్, నాగి ఋషి, జెట్టిపల్లి సాన్విక లు సిల్వర్ మెడల్, ఆరేపల్లి రశ్మిత, నాగి శివాని, జెట్టిపల్లి కార్తిషా, జెట్టిపల్లి తాన్విక లు బ్రాంచ్ మెడల్ లు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డులు సాధించిన విద్యార్థులను కరాటే గ్రాండ్ మాస్టర్ శ్రీ హన్ వసంత్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అవార్డు గ్రహీత గజ్జల అశోక్, కరాటే మాస్టర్ క్యాస రాజ శేఖర్, నాగి లక్ష్మిరాజం, ఆరెపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు అన్నదానం

## తిరుపతిలో ఘనంగా స్నేహితుల దినోత్సవం



**తిరుపతి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** స్నేహితుల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పార్కులో యోగ సభ్యులు, వాకర్స్ పతంజలి యోగ బృందంతో కలిసి స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్నేహితుల దినోత్సవం రోజున అనాధ పిల్లలతో కలిసి స్నేహ పూర్వకంగా వారిని ఆప్యాయతగా పలకరిస్తూ ఆ అనాధ పిల్లలకు ఉదయం ఆహారాన్ని అందజేశారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**కారేపల్లి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** కారేపల్లిమండల పరిధిలో చీమలపాడు ఐకెపి వివోఏ బాణోత్ బాసు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అతని దశదిన కర్మల కోసం ఆదివారం వివోఏ ల యూనియన్ తరపున బాసు కుటుంబ సభ్యులకు ఒక క్వింటా బియ్యంను చీమలపాడు మాజీ సర్పంచ్ మాళోత్ కిషోర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వివోఏ లు భూక్యా రాంబాబుకోలిశెట్టిశ్రీను, రాణి, రాంబాయి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.



కేంకేంద్ర పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పుట్టినరోజు సందర్భంగా తిరుపతిలో రాజు క్షేత్రాణీ ఐక్యవేదిక అధ్యక్షురాలు రుద్రరాజు శ్రీదేవి రాజు కన్వీనర్ గుంటమడుగు వసంత రాజు ఎస్ టి ఆర్ ఎఫ్ రీజనల్ కోఆర్డినేటర్ గుండ్రాజు సుకుమార్ రాజుల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్లో కేక్ కట్ చేసి శాలువా కప్పి సన్మానించారు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతిలో రాజుల ఆధ్వర్యంలో ఈ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వీరితోపాటు స్థానిక ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి పొన్నగంటి భాస్కర్ కోలా ఆనంద్ పలువురు క్షత్రియ సోదరులు శంకర్ రాజు, వెంకటేష్ రాజు, హేమంత్ రాజు, సుందర కుమార్ రాజు, గుండ్రాజు వెంకటేశ్వర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

*-తిరుపతి ఆగస్టు 4 (నిఘా న్యూస్):*

## చైన్ స్నాచింగ్ పై సీఐ మహేందర్ రెడ్డి విచారణ



**పాలకుర్తి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా పాలకుర్తి మండలం, బొమ్మెర గ్రామంలో బట్టు ఆగమ్మ భర్త కొమురయ్య (80) మధ్యాహ్నం నేరం జరిగిందని, ఆగమ్మకు చెందిన తులం బంగారం నల్లపూసల గొలుసును గుర్తు తెలియని వ్యక్తి చోరీకి పాల్పడ్డాడని పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. పాలకుర్తి ఎస్ఐ లక్ష్మీ ప్రసన్న కుమార్ తో కలిసి సీఐ మహేందర్ రెడ్డి బమ్మెరలో గ్రామస్థుల సమక్షంలో నేరం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి బాధితులను, ఇరుగుపొరుగు వారిని విచారించారు. కేసు నమోదు చేసి నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి చేరిపల్లి అశోక్ కేక్ కట్ చేసి ఘనంగా ఫ్రెండ్ షిప్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వివిధ రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

*-పాలకుర్తి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):*

## కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



**వరంగల్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** వరంగల్ లోని గౌతమి నగర్ లో ఆదివారం వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆఫీసు నందు, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆదేశానుసారం వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు మహమ్మద్ అజీజ్ ఖాన్, డివై ఎస్ ఓ సత్యవాణి, కైలాష్ యాదవ్ అబ్జర్వర్లుగా వ్యవహరించారు. వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ అబ్దుల్లా ఖాన్ కోశాధికారిగా ముఖర్జీ, వైస్ ప్రెసిడెంట్ గోగు నారాయణ, జాయింట్ సెక్రటరీగా మీర్జా ఇనాయతుల్లా బేగ్ అక్తర్ ఎంపికయ్యారు. ఈ సమావేశానికి వరంగల్ జిల్లాలోని 13 మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ బాడీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు.



అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధి గీతానగర్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వేడుకలు జరిపారు. శుభాకాంక్షలు చెప్పి సంతోషాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా స్నేహబంధం గొప్ప తనాన్ని గుర్తు చేసుకున్నారు.

*-మల్కాజిగిరి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):*

## నేడు కవితను కలవనున్న కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీకి వెళ్లారు. రెండు రోజులపాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవితను కలవనున్నారు. కాగా మార్చి 15న కవితను ఈడీ అరెస్ట్ చేసినవిషయం తెలిసిందే.

## చిరంజీవి విరాళం కోటి



**హైదరాబాద్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరినీ కలచివేస్తోంది. సహాయక చర్యల కోసం పలువురు సినీ తారలు ముందుకొచ్చి ఆపన్న హస్తం అందిస్తున్నారు. తాజాగా చిరంజీవి, రామ్ చరణ్ సంయుక్తంగా కేరళ సీఎం రిలీఫ్ ఫండ్ కు కోటి విరాళం ప్రకటించారు.

# ఇక నుంచి వేగంగా.. సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు

- జాప్యం లేకుండా చర్యలు చేపడతాం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో

**201మందికి రూ.84.53లక్షల మేరకు లబ్ధి**





**కూసుమంచి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో 140మందికి రూ.38.33లక్షలు, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో 161మందికి రూ.46.20లక్షలు మొత్తం రూ.84.53లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తమ ప్రభుత్వం వచ్చిన కొద్దికాలంలోనే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ఇంకా ఇలా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసాను అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పేదల వైద్యానికి కూడా డబ్బులు వెచ్చించలేదని, తాము నిధులు కేటాయించి మంజూరు చేయిస్తున్నామని అన్నారు. ఇకపై జాప్యం నెలకొనకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులను రోగి దరఖాస్తు చేసుకున్న నెలరోజుల్లోపే చెక్కు మంజూరయ్యేలా ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు. విపక్షానిది అవివేకం. కాంగ్రెస్ వచ్చింది నీటి, కరెంట్ కష్టాలు వచ్చాయంటూ విపక్ష బీఆర్ఎస్ నాయకులు విమర్శించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వర్షాలు పుష్కలంగా కురిసి ప్రాజెక్టులన్నీ నిండాయన్న సంగతి గ్రహించకపోవడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. కరెంట్ కోతల ఊసే లేకుండా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కూసుమంచి, నేలకొండపల్లి ఎంపీపీలు బాణోతు శ్రీనివాస్, వజ్జా రమ్య, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు మట్టె గురవయ్య, నాయకులు శాఖమూరి రమేష్, మంకెన వాసు, కొడాలి గోవిందరావు, ఎంపీటీసీ వంగూరి ఉష, చంద్రశేఖర్, బోయిన వేణు, పెంద్ర అంజయ్య, రాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చోరికి గురైన లారీ.. జిపిఎస్ ద్వారా పట్టేసిన ఓనర్

**పోలీసులకు ఫిర్యాదు చేసిన లారీ యజమాని**



**మణుగూరు, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** దొంగలు సైతం అప్‌గ్రేడ్ అయ్యారు. అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ దోచేస్తున్నారు. ఒక పోలీసుల సైతం రేంజ్‌లో చోరీ కేసులు ఛేదిస్తున్నారు. దొంగలు కామన్ గా బంగారం, వెండి బైకులు దొంగతనాలు చేస్తుంటారు. కానీ ఈ దొంగ మాత్రం వెరైటీ, ఒక్క దొంగతనంతో జీవితంలో సెటిల్ అయిపోవాలని అనుకున్నాడో ఏమో ఏకంగా లారీని దొంగిలించాడు. పాపం కానీ సీన్ రివర్స్ అయింది. టెక్నాలజీ పెరిగిపోవడంతో యజమాని తన లారీ చోరీకి గురైందని గుర్తించాడు. జిపిఎస్ ద్వారా తన లారీని పట్టుకున్నాడు. చివరికి దొంగ దెబ్బల పాలై కటకటాల వెనక్కి వెళ్ళాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో చోటుచేసుకుంది. మణుగూరు నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్‌కు బొగ్గుని రవాణా చేసే లారీ లోడింగ్ లేకపోవడంతో, ఆఫీస్ వద్ద నిలిపి ఉంచాడు డ్రైవర్. అదే సమయంలో మద్యం మత్తులో అక్కడికి వచ్చిన ఓ దొంగ తాళం పగలగొట్టి లారీని ఎత్తుకుపోయాడు. ఒక్కసారిగా లారీ కనిపించక పోవడంతో దాన్ని వెతుకుతూ డ్రైవర్, తన యజమానికి విషయం తెలియజేశాడు. ఈ క్రమంలోనే యజమాని ఈశ్వర్ రెడ్డి జిపిఎస్ ద్వారా లారీ రామానుజవరం వద్ద ఉన్నట్లు గుర్తించాడు. వెంటనే అక్కడి వెళ్లి స్థానికులతో కలిసి లారీ పట్టుకున్నారు. దొంగకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. లారీ దొంగిలించిన వ్యక్తి గతంలో డ్రైవర్ గా పని చేసేవాడని గుర్తించారు. దొంగకు నేర చరిత్ర కూడా ఉందని ఇటీవలే జైలు నుండి తిరిగి వచ్చాడని పోలీసులు చెప్తున్నారు. ప్రస్తుతం నిందితుడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మణుగూరు పోలీసులు.

# స్వచ్ఛదనం-పచ్చదనంను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్**



**ఖమ్మం, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** సోమవారం నుండి ఈ నెల 9 వరకు 5 రోజుల పాటు చేపట్టే స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పరిశుభ్రత, పచ్చదనం ప్రోత్సహించి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి ప్రతిరోజు ఖచ్చితంగా పరిశుభ్రత చేపడుతూ, ఇంటి స్థాయి నుండి కమ్యూనిటీ స్థాయి వరకు మొక్కలు నాటాలన్నారు. నేడు, ఆగష్టు 5న మొదటిరోజు, స్థానిక నాయకులు, స్వయం సహాయక సంఘాల, యువకులు, వార్డు కమిటీలతో సమావేశం, ర్యాలీ నిర్వహించాలన్నారు. ఇంటిస్థాయిలో వేరుచేయబడిన చెత్తను సేకరించి, కంపోస్టు ఎరువు తయారు చేయాలన్నారు. వీధులు, నివాస ప్రాంతాలు, ప్రజాసంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, బస్ స్టాప్ లు శుభ్రపరచడం చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశించిన ప్రకారం రోజువారి కార్యక్రమాలు ఖచ్చితంగా చేపట్టాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ సెంట్రల్ ప్రమాణ స్వీకారం

- సేవలకు నిలువెత్తురూపం లయన్స్ క్లబ్ సెంట్రల్
- డిస్ట్రిక్ట్ 316 ఏ గవర్నర్ ఎన్.వి బి ఎస్ ఎస్.ప్రసాద్
- హాజరైన జిల్లా ప్రముఖులు,సేవా

**సంస్థలప్రతినిధులు,వైద్యులు**




**శ్రీకాకుళం, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** వైభవంగా లయన్స్ క్లబ్ సెంట్రల్ ప్రమాణ స్వీకరణోత్సవం ఆదివారం నగరంలో ఒక ప్రవేట్ హాల్ లో అతిరథ మహారథుల నడుమ ఘనంగా జరిగాయి. లయన్స్ క్లబ్ సెంట్రల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్నీ, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 316-ఏ గవర్నర్ ప్రొఫెసర్ ఎన్.వి.బి.ఎస్.ఎస్.ప్రసాద్, జోన్ చైర్మన్ పొన్నాడ.రవి కుమార్ అధ్యక్షతన చేయించారు. అధ్యక్షులుగా ప్రముఖ వైద్యులు,సంఘ సేవకులు, సన్ రైజ్ హాస్పిటల్ అధినేత డాక్టర్.బొడ్డేపల్లి సురేష్, ఎన్నుకున్నారు. సెక్రటరీగా ప్రముఖ వైద్యురాలు డాక్టర్.పైడి సింధూర, కోశాధికారిగా జోగి భారతిలు ప్రమాణ స్వీకరణ చేయగా, ఉపాధ్యక్షులుగా ప్రొఫెసర్ డి.విష్ణు మూర్తి, బరాటం. విశ్వేశార రావు, క్లబ్ డైరెక్టర్ గా పొట్నూరు. నరేష్, మార్కెటింగ్ ఛైర్ పర్సన్ గా ఉర్లం.శివతేజ, మెంబర్షిప్ ఛైర్పర్సన్ బరాటం.కృష్ణ చైతన్య, క్లబ్ సర్వీసెస్ ఛైర్పర్సన్ డా.ఎంకే.మిశ్రో లతోపాటు 30 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అధ్యక్షులు డా.బొడ్డేపల్లి.సురేష్ మాట్లాడుతూ ప్రజారోగ్యంపై ప్రత్యేక ద్రుష్టి సారించి, ప్రజారోగ్య కేంద్రంతో పేదల కష్టాలు, తీరుస్తామని,ప్రజా వైద్యశాల ఏర్పాటు చేస్తామని, సేవల్లో ముందుంటా మని, మేము చేసే ప్రతీ కార్యక్రమం ప్రజలకు ఉపయోగపడే విధంగా చేస్తూ, జీవితకాల ప్రాజెక్ట్ లతో ముందుకు వెళ్తామని, శ్రీకాకుళాన్ని పర్యావరణ రహిత జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకుంటామని, అందుకు తగ్గ కార్యాచరణను సెక్రటరీ డా.పైడి.సింధూర, కోశాధికారి జోగి భారతి, మిగతా సభ్యులతో కలసి సిద్ధం చేసుకున్నామన్నారు. ఈ ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి విచ్చేసి, ఆశీర్వదించటానికి వచ్చిన ప్రతీ ఒక్కరికీ లయన్స్ క్లబ్ సెంట్రల్ శ్రీకాకుళం తరుపున పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాకు వెన్నంటే ఉండిజిల్లా వ్యాప్తంగా ఎనలేని సేవలందిస్తున్న జోన్ చైర్మన్ పొన్నాడ రవికుమార్, మెంటర్ నటుకుల. మోహన్, డా.బాడాన.దేవా భూషణ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం హాజరైన ప్రముఖులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలోశ్రీకాకుళం జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు సనపల నరసింహ మూర్తి,జర్నలిస్ట్ కామేష్, జిల్లా ప్రముఖులు, సేవా సంస్థలప్రతినిధులు, పాత్రికేయులు, జర్నలిస్టులు, వైద్యులు,ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# తోటి మిత్రుడికి స్నేహితుల సాయం



**పాలకుర్తి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 1984-85 సంవత్సరానికి చెందిన స్నేహితుడు లొంక మల్లేష్ గ్రామం తొర్రూర్ మండలం పాలకుర్తి గ్రామానికి చెందిన .శ్రీ కనకదుర్గ వృద్ధాశ్రమం గ్రామం పున్నెలు మండలం ఐనవోలు జిల్లా వరంగల్ లో తను తన భార్య సాంబలక్ష్మి ఇద్దరూ పెరాలసిస్ తో ఉంటుండగా తనతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు గుర్తించి మానవత్వం చాటుకున్న 1984-85 పూర్వ విద్యార్థుల నిధి నుండి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆశ్రమంలో తన స్నేహితులతో పాటు ఉంటున్న అనాథలకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుస్కూరి శ్రీనివాస్ రావు పాలకుర్తి మాజీ జెడ్పిటిసి, వీరమనేని సోమేశ్వర్ రావు,చారగుండ్ల సదానందం, సిహెచ్.లింగమూర్తి, వెల్లం రత్నాకర్, చిట్యాల యాకయ్య (ఇంజనీర్)తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యూనివర్సిటీకి.. పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

**ఆర్యవైశ్య యువజన సంఘం**
**అధ్యక్షులు కొత్త రవి**



**బాలాపూర్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ పేరు మార్పును విరమించుకోవాలని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షుడు కొత్త రవి కోరారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు యూనివర్శిటీ పేరు మహనీయులు పొట్టి శ్రీరాములుకు బదులు సురవరం ప్రతాపరెడ్డి గా మార్చాలని నిర్ణయించినట్లుగా తెలిపారని దానితో ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతింటాయని అన్నారు. సురవరం ప్రతాప రెడ్డి పేరు ఏదేనీ కొత్త యూనివర్సిటీ లేదా నిజామాబాద్ లో వున్న తెలంగాణ యూనివర్శిటీకి నామకరణం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహనీయులు పొట్టి శ్రీరాములు పేరును మార్పు ఉపసంహరించుకోవాలని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్యవైశ్యులు కూడా పాల్గొని అమరులయ్యారని ఆయన గుర్తు చేశారు.

## ప్రతిఫలం ఆశించనిదే స్నేహం

**ఫ్రెండ్షిప్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు**



**విశాఖపట్నం, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** సృష్టిలో స్నేహితులు మాత్రమే ప్రతిఫలం ఆశించకుండా మన మంచిని కోరుకుంటారని స్నేహం మాత్రమే ప్రపంచంలో అత్యంత విలువైన విడదీయరాని సంబంధం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం లోని గోపాలపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో 1987-88 పదో తరగతి విద్యార్థులు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి బిపి ఆపరేటర్ మిషన్ల బహుకరణ



**వికారాబాద్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్ సాదు సత్యానంద్ (ధారూర్) 5 రక్త పీడనం కొలిచే వైద్య పరికరాలను (బిపి ఆపరేటర్ మిషన్లను) ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ రామచంద్రయ్య, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1శాంతబాయి చేతుల మీదుగా ఆసుపత్రికి బహుకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ బీపీ ఆపరేటర్ మిషన్లను బహుకరించిన డాక్టర్ సాదు సత్యానంద్ కు ధన్యవాదాలు తెలిపారు. ఆసుపత్రికి వైద్య పరికరాలు అందించడానికి దాతలు ఇంకా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సీనియర్ సహాయకులు మధుకర్ ఉన్నారు.

## కారేపల్లిలో నేడు ప్రజావాణి



**కారేపల్లి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** కొన్ని సంవత్సరాల నుండి ఖమ్మం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం మార్పులు చేసినట్టు తాహసిల్దార్ సంపత్ కుమార్ కారేపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నుండి ఈ ప్రజావాణి కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నిర్వహిస్తున్నామని అన్నారు. మండలంలో అన్ని శాఖల మండల అధికారులు ఏఈ లు, హెల్త్ డిపార్ట్మెంటు, అంగన్వాడి, ఐకెపి, ఫారెస్ట్, ఎక్సేంజ్ ఇతర శాఖలు ఉదయం పదిగంటల ముప్పే నిమిషాలకు హాజరుకావాలని తెలిపారు. అధికారులంతా మధ్యాహ్నం ఒంటిగంట ముప్పే నిమిషాలకు కార్యక్రమం ముగిసే వరకు ఉండాలని ఆదేశించారు. సమస్యలు తెలపడానికి వచ్చే బాధితులు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లకుండా మండల తహసిల్దార్ కార్యాలయానికి రావాలని అన్నారు.

## మూసి వంతెన మరమ్మతులకు నిధులు మంజూరు

**వలిగొండ, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో భువనగిరి నుండి నల్గొండ పోయే వలిగొండ మూసి వంతెనపైన ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడడంతో కొన్ని రోజుల నుండి ప్రయాణికులు విద్యార్థులు ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందులు గురవుతున్నారు. అలాగే ప్రమాదాలు జరుగుతున్నవి ఈ విషయాన్ని తెలుసుకొని మూసి వంతెన పరిశీలించిన స్థానిక భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి మరమ్మతుల గురించి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి వలిగొండ మూసి వంతెనపైన మరమ్మతులు కోసం 30,04,948 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. సహకరించిన స్థానిక ఎమ్మెల్యేకు మండల ప్రజలు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే మామిడిని సన్మానించిన వాల్తేర్ క్లబ్

**పాతపట్నం నియోజక వర్గం సమస్యలు పరిష్కారానికి కృషి**






**విశాఖపట్నం, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** పాతపట్నం నియోజక వర్గంలోని సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ఆదివారం విశాఖపట్నంలోని వాల్తేరు క్లబ్ వారిచే ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు వాల్తేరు క్లబ్ సభ్యులు దుశ్శాలువా కప్పి పుష్ప గుచ్ఛమిచ్చి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను నమ్మి టికెట్ ఇచ్చిన అధినేతకు అఖండ మెజారిటీతో గెలిపించిన పాతపట్నం ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే ఎంజీఆర్ అన్నారు. నియోజక వర్గంలో అభివృద్ధికి రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సంపూర్ణ సహాయ సహకారములు అందించాలని కోరారు. అలాగే నన్ను ఇంతటి ఘన సన్మానం చేసినందుకు వాల్తేర్ క్లబ్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనర్ రాజు,టి.కే రాజు, టి.యస్.ఎన్ రాజు,కే.రోహన్ తోపాటు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాట గంగమ్మకు పూజలు చేసిన ఎమ్మెల్యే అమర్



**పలమనేరు, అగస్టు 4 (నిఘా న్యూస్):** బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని బాట గంగమ్మ ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. అమావాస్య పూజలలో భాగంగా ఆలయంలో నిర్వహించిన ఈ పూజలలో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఆయన్ను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, తెలుగు యువత నాయకులు భువనచంద్ర గౌడ్, అరుణ్, అంబరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తో సబిత భేటీ



**బాలాపూర్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆ పార్టీ ఎమ్మెల్యే సబితా రెడ్డి భేటీ అయ్యారు. అసెంబ్లీలో జరిగిన ఘటనకు సబిత ఆవేదనకు గురైన నేపథ్యంలో ఆమెతో కేసీఆర్ మాట్లాడారు. ఈ అంశంలో భవిష్యత్ కార్యాచరణపై ఇరువురూ చర్చించినట్లు సమాచారం. సబిత వెంట ఆమె కుమారుడు కార్తీక్ రెడ్డి కూడా ఉన్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉప్పల్ - నారపల్లి ఎలివేటర్ ఎక్స్‌ప్రెస్ పై ఓవర్ నిర్మాణ పనుల పురోగతితో పాటు జాతీయ రహదారుల పరిశీలిస్తున్న రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, అధికారులు హరిచందన తదితరులు పాల్గొన్నారు.

– పీర్జాదిగూడ, ఆగస్టు 4 (నిఘా న్యూస్):



# ఐదు ప్రభుత్వ ఉద్యోగాలతో.. సత్తా చాటిన వెల్వర్తి యువకుడు



**వలిగొండ, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలోని వెల్వర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బోదాసు శ్రీను-సునీత దంపతుల పుత్రుడు హరి ప్రకాశ్ బీటెక్ పూర్తి చేశాడు. ఇటీవల వెలువడిన ఏఈఈ ఫలితాల్లో మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ లో గెజిటెడ్ ఉద్యోగం సాధించాడు. దీనితోపాటు ఇంకా నాలుగు ఉద్యోగాలు ఏఈ, కానిస్టేబుల్, టీపీబీఓ(టౌన్ ప్లానింగ్ అండ్ బిల్డింగ్ ఓవర్ సిర్), గ్రూప్-4 వంటి ఉద్యోగాల్లోనూ ఎంపికయ్యాడు. ప్రస్తుతం హరిప్రకాష్ భువనగిరి ఫైర్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. హరి ప్రకాష్ పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

# ఆర్కే బీచ్‌లో హ్యాండ్లూమ్ సారీ వాక్

**దేశంలో చేనేత చీరలకు ప్రత్యేక గుర్తింపు : అనిత**



**విశాఖపట్నం, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** డిస్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ లో ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్ సారీ వాక్ ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. కార్యక్రమంలో వెయ్యి మీటర్ల చేనేత చీర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చీర కట్టులో మహిళలు చేసిన నడక పలువురిని ఆకర్షించింది. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ భారతదేశంలో చేనేత చీరలకు ప్రత్యేక గుర్తింపు ఉందని చెప్పారు.ం

# అనాధ శవానికి తలకొరివి పెట్టిన గట్టు గిరి

**పాడే మోసిన ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి**



**బాలాపూర్, ఆగస్టు 4, (నిఘా న్యూస్):** మైలార్ దేవ్ పల్లి పరిధిలో గుర్తుతెలియని 65 సంవత్సరాల వృద్ధుడు రోడ్డు పక్కన గాయలతో నిస్సహాయస్థితిలో ఉండగా స్థానిక పోలీసులు గమనించి మాతృదేవోభవ అనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరికి సమాచారం ఇచ్చారు. దానితో బుధవారం ఆయన తన బృందంతో అక్కడికి వెళ్ళి ఆ వృద్ధుడిని చేరదీశారు. ఆ వృద్ధుడు వచ్చినప్పటి నుండి ఆహారం సరిగ్గా తీసుకోక పోవడంతో వైద్యునికి చూపించి చికిత్స చేయించారు. అయినా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది పడుతూ ఆదివారం ఉదయం చనిపోయాడు. ఆయన సంబంధీకుల వివరాలు తెలియక పోవడంతో ఆయన తన కుటుంబ సభ్యులు కలిసి చనిపోయిన వృద్ధుడికి తలకొరివి పట్టి దహన సంస్కారములు నిర్వహించారు. వృద్ధుడి దహన సంస్కారాలకు స్థానిక కార్పోరేటర్ తోట శ్రీధర్ రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. చనిపోయిన అనాధ వృద్ధుడికి తలకొరివి పట్టి దహన సంస్కారాలు నిర్వహించిన గట్టు గిరి సేవాగుణాన్ని ప్రతి ఒక్కరు కొనియాడారు.

# 1270 రోజులకు చేరుకున్న విశాఖ ఉక్కు దీక్షలు

- ఉక్కును అమ్మాలని చూస్తే ప్రతిఘటన తప్పదు
- ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ.ఓబులేసు

**విశాఖపట్నం, ఆగస్టు4 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్మాలని చూస్తే ప్రతి ఘటన తప్పదని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు హెచ్చరించారు. ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపడుతున్న రిలే దీక్షలు 1270 రోజుకు చేరుకున్న నేపథ్యంలో ఓబులేసు దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలను విరమించుకోవాలని అన్నారు. ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన ఈ కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయడానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును ఆదుకోక పోవడమే కాకుండా అమ్మాలని చూడడం సరైంది కాదన్నారు.మూడేళ్లకు పైగా ఉద్యోగులు దీక్షలు చేపట్టినప్పటికీ కేంద్రంలో చలనం లేక పోవడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన ప్రయత్నాన్ని విరమించు కోవాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఈ దీక్షల్లో కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. ఇంకా ఈ దీక్షల్లో ఉక్కు ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మన్మధ రావు, జి.ఎస్.జె.అచ్యుత రావు, నాయకులు కొండల రావు,కసి రెడ్డి సత్యనారాయణ, రెహమాన్, ఉక్కు ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ మసేనరావు, అదనపు ప్రధాన కార్యదర్శి జె.రామ కృష్ణ, కోశాధికారి కె.రాజ బాబు, డొక్కా.నర్సింగరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంత్రి రవి, మంగ రాజు,నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఓబీసీ మహాసభల వాల్ పోస్టర్ విడుదల

**ఈనెల 7న అమృత్సర్ ఓ బి సి మహాసభ**

**భవిష్యత్తు కార్యచరణ నిర్ణయిస్తాం : విక్రమ్ గౌడ్**

**మల్కాజ్గిరి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** అల్వాల్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ దీక్షా శిబిరం వద్ద ఈనెల 7వ తేదీన పంజాబ్ లోని అమృత్సర్ లో జరగనున్న అఖిలభారత జాతీయ ఓబీసీ తొమ్మిదవ మహాసభల వాల్ పోస్టర్ ను బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రం గౌడ్ , బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారితో కలిసి ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణనను జరిగి బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని బీసీలు పోరాటం చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు, బీసీల సుదీర్ఘ పోరాటాన్ని, బీసీల ఆకాంక్షలను గౌరవించి కేంద్ర ప్రభుత్వం ఇకనైనా సమగ్ర కుల గణనను చేపట్టి బీసీలకు విద్యా, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో సమాన వాటా దక్కేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి బీసీల ఆకాంక్షలను, బీసీల వానిని వినిపించడానికి ఈనెల ఏడో తేదీన పంజాబ్ ని రాష్ట్రంలోని అమృత్సర్ పట్టణంలో గురునానక్ దేవ్ యూనివర్సిటీలోని జూబ్లీ సెలబ్రేషన్ కన్వెన్షన్ సెంటర్లో 9వ జాతీయ ఓబిసి మహా సభను నిర్వహిస్తున్నామని, ఈ మహాసభకు దేశ వ్యాప్తంగా 29రాష్ట్రాల నుండి పదివేల మంది ఓబీసీ ప్రతి నిధులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఓబిసి మహాసభలో జాతీయ స్థాయిలో ఓబీసీ డిమాండ్లపై చర్చించి, సమగ్ర కుల గణన కోసం ప్రభుత్వాలపై వచ్చి తీసుకు రావడానికి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని అని ఆయన తెలిపారు. అలాగే ఈనెల తొమ్మిదవ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల మహాధర్నాను చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ రెండు కార్యక్రమాలను బీసీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రమ్ రజక, ప్రధాన కార్యదర్శి గౌతమ్ ప్రజాపతి, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మధుసూదన్ గౌడ్, అర్జున్, నిరంజన్, ఆశిష్, నిరంజన్, ధనుష్, అక్షయ్, చరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్డీఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి

**మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి**



**పలమనేరు, ఆగస్టు 4(నిఘా న్యూస్):** ఎన్డీఏ కూటమితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగా ఆదివారం చిత్తూరు సమీపంలో ఓ విందుకు హాజరైన ఆయన పలమనేరు పట్టణంలో ఉన్న శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి భవిష్యత్తు కార్యక్రమాలు గురించి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఉద్దేశంతో పలమనేరు పట్టణానికి వచ్చానని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అరాచక పాలనకు చరమగీతం పాడి రాష్ట్రం అభివృద్ధి చెందాలని సంకల్పంతో ఎన్డీఏ కూటమికి ఎన్నడూ లేని విధంగా బ్రహ్మరథం పట్టారని, ఏ నమ్మకముతో అయితే అధికారాన్ని ఇచ్చారు. దానికి రెండంతలుగా అభివృద్ధి చేయడానికి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కేంద్రంలో నరేంద్ర మోడీ సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి, కలయిక చాలా అద్భుతంగా ఉందని ఈ మూడు పార్టీలను ప్రజలు ఆశీర్వదించాలని తెలిపారు. అదేవిధంగా దేశంలోని అత్యధిక పెద్ద ప్రాజెక్ట్ అయిన పోలవరంను కేంద్ర ప్రభుత్వ,రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు త్వరితగతిన పూర్తి చేసే బాధ్యత ఆయన తీసుకున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు వలన 23 లక్షల ఎకరాలు సాగునీటిని పొందే అవకాశం ఉందని, అదేవిధంగా గోదావరి నుండి 10 లక్షలు ఎకరాలకు, కృష్ణానది నుండి 13 లక్షల ఎకరాలకు మన ప్రాంతానికి కూడా నీరు తెచ్చుకునే అవకాశం ఉందన్నారు. అమరావతి క్యాపిటల్ సిటీకి నిధులు కావాలని ముఖ్యమంత్రి కోరగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే 15 వేల కోట్లు విడుదల చేశారని తెలిపారు. అనంతరం శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గంగవరం మండలంలోని కీలపట్ల కోనేటిరాయ స్వామి దేవాలయాన్ని టిటిడిలో విలీనం చేస్తూ అభివృద్ధి చేయాలని కోరగా ఆయన వెంటనే స్పందించి పరిష్కరించారన్నారు. పలమనేరు నుండి కీలపట్ల దేవాలయం వరకు ఉన్న సింగల్ రోడ్డును డబుల్ రోడ్డు చేస్తే బాగుంటుందని విలేకరులు అడిగిన ప్రశ్నలకు మాజీ ముఖ్యమంత్రి అందిస్తూ శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి అభివృద్ధి పరుస్తారని చెప్పాగా, ఆయన స్పందిస్తూ తప్పకుండా డబుల్ రోడ్డుతో పాటు కీళ్లపట్ల వద్ద రింగ్ రోడ్డు ఏర్పాటుచేసి జరవారిపల్లి మీదుగా నేషనల్ హైవేలోకి అనుసంధానం చేయడానికి తప్పక ప్రయత్నిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, పలమనేరు టిడిపి పట్టణ కన్వీనర్, ఆర్‌బిసి, కుట్టి, ఆర్ వి బాలాజీ, గిరి, గంగవరం మండల కన్వీనర్ సోమశేఖర్ గౌడ్, టిడిపి,జనసేన పార్టీ బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారి పలుకును అమలు చేయండి

- బుర్జుగల్లీ హనుమాన్ టెంపుల్, బొడ్రాయిని పునర్నిర్మించండి
- దేవస్థాన సేవా సమితికి విజ్ఞప్తి చేసిన భక్తులు



**అంబర్‌పేట ఆగస్ట్ 4(నిఘా న్యూస్):** ఇటీవల జరిగిన బోనాల జాతర సందర్భంగా అంబర్ పేట మహంకాళి దేవాలయం వద్ద నిర్వహించిన రంగం కార్యక్రమంలో అమ్మవారు చెప్పిన మాటకు దేవస్థాన సేవాసమితి కార్యవర్గం కట్టుబడి ఉంటుందా అనే ప్రశ్నలు సర్వత్రా తలెత్తుతున్నాయి. ఈ సందర్భంగా జరిగిన భవిష్యవాణి కార్యక్రమంలో మహంకాళి అమ్మవారు దేవస్థాన సేవా సమితికి కొన్ని ఆదేశాలను చేసింది. ముందుగా అంబర్ పేట ప్రధాన రహదారిలో ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా బొడ్రాయి (పోత లింగన్న దేవాలయం) కిందికి వెళ్లిపోయిందని, బొడ్రాయి పైనుండి రాకపోకలు సాగించడం ద్వారా అరిష్టం కలుగుతుందని అమ్మవారు భవిష్యవాణిలో హెచ్చరించింది. దీనిని దృష్టిలో పెట్టుకుని దేవస్థాన సేవా సమితి బొడ్రాయిని ఫ్లైఓవర్ కింది నుంచి పక్కకు మార్చాలని, బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించాలని, గ్రామస్తులంతా బోనాలను సమర్పించాలని దేవస్థానం సేవా సమితిని అమ్మవారు ఆదేశించింది. అదేవిధంగా శిథిలావస్థకు చేరుకున్న బుర్జుగల్లీ హనుమాన్ దేవాలయాన్ని పునర్ నిర్మించాలని అమ్మవారు భవిష్యవాణి ద్వారా సూచించింది. ఇంతవరకు బాగానే ఉన్నా భవిష్యవాణిలో అమ్మవారి నోటి నుంచి వచ్చిన వాక్కులను అంబర్ పేట దేవస్థాన సేవా సమితి ఎంత మేరకు పాటిస్తుందనే ప్రశ్నలు ప్రస్తుతం తలెత్తుతున్నాయి. గతంలో బోనాల పండుగ సందర్భంగా భవిష్యవాణిలో అమ్మవారు ఎన్నోసార్లు ఈ రెండు విషయాలు ప్రస్తావించడం జరిగిందని, కానీ దేవస్థాన సేవా సమితి అమ్మ వారి మాటను నిజం చేయలేదని అంబర్ పేట గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈసారి భవిష్యవాణిలో అమ్మవారి నోటి నుంచి వచ్చిన ఆదేశాలకు దేవస్థాన సేవా సమితి కట్టుబడి ఉండి, బుర్జుగల్లీ హనుమాన్ టెంపుల్, బొడ్రాయిని పునర్ నిర్మించాలని అంబర్ పేట గ్రామస్తులు కోరుతున్నారు.

# పీర్జాదిగూడలో వైభవంగా బోనాలు

**ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి మల్లారెడ్డి**



**మేడిపల్లి, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన బోనాల వేడుకలలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు మల్లారెడ్డి, మేయర్ వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. అంతకుముందు మేయర్ కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా పీర్జాదిగూడలో బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ప్రజలంతా కులమతాలకు అతీతంగా ఎంతో సంతోషంగా ఈ బోనాల పండుగను జరుపుకుంటున్నారని,ఆ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న సంప్రదాయాల్ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందజేసే విధంగా అందరూ కలిసికట్టుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, జావేద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, శంకర్ రావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాగర్ డ్యామ్ గేట్ల ఎత్తివేత

**575 అసుగుల వద్ద జలాశయం నీటి మట్టం**

**నిండు కుండల నాగార్జున సాగర్ జలాశయం**



**నాగార్జునసాగర్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** కృష్ణమ్మ పరవళ్ళతో ఎగువ జలాశయాలు నిండు కుండాల మారాయి. ఇప్పటికే శ్రీశైలం గేట్లు ఎత్తగా,నేడు ఉదయం 8 గంటలకు ఎన్ఎస్పీ అధికారులు సాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయనున్నారు. ఎగువ శ్రీశైలం ప్రాజెక్టు నుండి 3,22,817 క్యూసెక్కుల వరద కొనసాగుతుండటం సాగర్ జలాశయం నీటిమట్టం ప్రస్తుతానికి 576.10 అడుగులకు చేరుకోవడం పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరువలో ఉంది.ఎగువ శ్రీశైలం నుండి భారీ వరద వస్తుండటంతో ముందస్తుగా అంచనా వేసి నేడు సాగర్ జలాశయానికి క్రస్ట్ గేట్ల ద్వారా అధికారులు నీటిని విడుదల చేయనున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 576.10 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 271.9007 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 26,040 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 5700 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 4613 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1200 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 320 క్యూసెక్కుల నీటిని మొత్తం 37,873 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com